# క్రైమ్, క్రిమినల్ ట్రాకింగ్ సిస్టమ్‌ను ప్రారంభించిన డీజీపీ

**-వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న పోలీస్ కమిషనర్**

ఖమ్మం క్రైం, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

క్రైమ్, క్రిమినల్ ట్రాకింగ్ సిస్టమ్ (సిసిటిఎన్ఎస్ 2.0 వెర్షన్) మొబైల్ అప్లికేషన్‌ను తెలంగాణ రాష్ట్ర డీజీపీ




2లో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 15, అక్టోబర్ 2022 16 పేజీలు


# సారుకెంత..? సర్కారుకెంత?

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** ఖమ్మం రవాణా శాఖపై ప్రభుత్వం నియంత్రణ కోల్పోయిందా? రవాణా సేవలను ప్రయివేట్ బ్రోకర్లకు లీజుకు ఇచ్చిందా? ఆన్‌లైన్ సేవలను నిలిపేసి అడ్డదారిలో అక్రమాలకు అనుమతులిచ్చిందా? ఈ ప్రశ్నలు ఖమ్మంలోని ఆర్టీఏ కార్యాలయానికి వెళ్లిన ప్రతివారినీ వేధిస్తున్నాయి. సదరు కార్యాలయంలో సర్కారు నిబంధనలకు ఎప్పుడో పాతరవేయగా కొత్తగా ఆ శాఖలో శాఖోపశాఖలుగా పుట్టుకొస్తున్న ప్రయివేట్ సైన్యం సామంత రాజ్యాన్ని తలపిస్తోంది. గత రెండేళ్లుగా సంబంధిత కార్యాలయంలో జరిగిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు.. మంజూరు చేసిన డ్రైవింగ్ లైసెన్స్‌లు.. ఓవర్‌లోడ్ గ్రానైట్ లారీలపై నమోదైన కేసులు పరిశీలిస్తే అసలు భాగోతం బట్టబయలు కానుంది. ఆన్‌లైన్ సేవలకు ముసుగేసి పాతకాలపు ఫైళ్ల విధానంలో సర్కారు ఖజానాకు కన్నం వేస్తున్న కంత్రీలు కటకటాలపాలుకావడం ఖాయంగా కనిపిస్తోంది.



2 లో..

- ప్రభుత్వాన్ని పక్కనపెట్టి సామంత రాజ్యం
- రవాణా శాఖ కార్యాలయంలో కనిపించని సర్కారు సేవలు
- ప్రయివేట్ బ్రోకర్లతో ఆఫ్‌లైన్ దోపిడీ
- రెండేళ్ల లెక్కలు తీస్తే వెలుగు చూడనున్న అక్రమాలు



## సాగు చేసే భూముల్ని.. సర్వే చేయట్లే..

- సిద్దారం గిరిజన రైతుల ఆక్రందన
- ఈ భూముల కోసం జైలుకెళ్లాం
- పట్టా ఇవ్వకుంటే ఊరుకునేది లేదు



2లో...

**ఇల్లెందు, ప్రభాతవార్త :** ముప్పై ఏళ్లకు పైగా పోడు భూములు సాగు చేస్తున్నాం.. రెండేళ్ల క్రితం అటవీశాఖ అధికారులు తాము సాగు చేసే భూముల్లో ట్రెంచ్ కొట్టేందుకు ప్రయత్నిస్తే అడ్డగించాం.. అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపినా భయపడకుండా ఉండి ట్రెంచ్ పనుల్ని అడ్డుకున్నాం.. అయినా ఇప్పుడు ప్రభుత్వం కొత్త జీవో ప్రకారం సాగు చేసే పోడు భూముల్ని సర్వే చేయాల్సి ఉండగా, తాము సాగు చేసే పోడు భూములకు అటవీశాఖ అధికారులు అడ్డంకులు పెడుతున్నారంటూ ఇల్లెందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలం సిద్దారం గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



మృతురాలు (ఫైల్)

## కన్నీళ్లకు కరగని రెవెన్యూ

- కూతురు శవంతో పోస్టుమార్టం కోసం పడిగాపులు
- బాధితుల గోడును పట్టించుకోని ఆళ్లపల్లి తహసీల్దార్
- ప్రజాప్రతినిధుల సూచనలు సైతం బేఖాతర్
- ఖమ్మం జిల్లా కలెక్టర్ జోక్యంతో ఖమ్మం తహసిల్దార్ పంచనామా



16లో...

## గ్రూప్I పరీక్ష నిర్వహణలో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్



16లో...

## విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ కలుగవద్దు

-తెలంగాణ రాష్ట్ర గురుకుల డిప్యూటీ సెక్రటరి శ్రీనివాసరెడ్డి, ఓఎస్‌డీ జగదీశ్వర్‌రెడ్డి

# సారుకెంత? సర్కారుకెంత?

ఖమ్మం రవాణా శాఖ కార్యాలయం పక్కా ప్రయివేటు సేవలకు అడ్డాగా మారింది. ముడుపులు కోట్లు దాటుతున్నా.. ప్రభుత్వ సేవలు అమలులో లేకున్నా అడిగే నాధుడే లేకపోవడంతో అక్రమాలకు ఆజ్యం పోసినట్లయింది. గతంలో కొద్దోగొప్పో నిబంధనలు పాటించిన కార్యాలయం గత రెండేళ్ళుగా పూర్తిగా అక్రమాలకు నిలయంగా మారింది. రవాణాశాఖ సేవలను మరింత విస్తరించే క్రమంలో ప్రభుత్వం ఆన్‌లైన్ సేవలను ప్రోత్సహిస్తుండగా ఖమ్మంలో మాత్రం ఆ సేవలు అమలు కావడం లేదు.పాత కాలపు నాటి ఫైళ్ళ విధానంలోనే ప్రయివేటు ఏజెంట్ల ద్వారానే పనులు చేయించుకోవాల్సిన అగత్యం జిల్లా వాసులకు తప్పడం లేదు. ఆన్‌లైన్ సేవలు అందుబాటులో లేవనే నెపంతో సాంకేతిక కారణాలు చూపి పాత విధానాన్నే అవలంభిస్తుడటం ద్వారా ఫైళ్ళతో పాటు పచ్చనోట్లు పద్దతి ఇంకా ఇక్కడ కొనసాగుతూనే ఉంది. ప్రయివేటు వాహనాల రిజిస్ట్రేషన్‌ల మాట ఎలా ఉన్నా వ్యవసాయ ట్రాక్టర్లకు కూడా ముక్కుపిండి మాముళ్ళు దండుకోవడం సంబంధిత అధికారులకే చెల్లింది.

**బ్రోకర్ల మయం:**

రవాణా శాఖ కార్యాలయంలో నానాటికీ పెరిగిపోతున్న ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం అధికారులకు కాసులు తెచ్చి పెడుతుండగా సర్కారు ఖజానాకు మాత్రం తీవ్రంగా గండిపడుతోంది. నెలనెలా గ్రానైట్ లారీలు, ట్రాక్టర్ల నుండి మామూళ్ళు వసూలు చేసే వ్యక్తులు కూడా రవాణాశాఖకు చెందిన వారు కాకపోవడం సదరు అధికారుల ముందుచూపుకు అద్దం పడుతోంది. వాహనాల ఫిట్నెస్ మాట ఎలా ఉన్నా ప్రజల ప్రాణాల మీదకు తెచ్చే భారీ గ్రానైట్ రాళ్ల రవాణా బహరంగమే అయినా ఓవర్‌లోడ్లపై ఇప్పటి వరకు ఆ స్థాయిలో కేసులు లేకపోవడం మామూళ్ళ బాగోతాన్ని బట్టబయలు చేస్తోంది. మరోవైపు పాఠశాలలు, కళాశాలల బస్సుల విషయంలోనూ సదరు అధికారులు మామూళ్ళ పాటే పాడుతుండటంతో సంబంధిత విద్యా సంస్థలు కొన్ని పాతకాలపు బస్సులతో యధేచ్ఛగా విద్యార్థతో తిరుగుతున్నాయి. ఓవైపు ప్రాణాలు తీసే గ్రానైట్ ఓవర్‌లోడ్ లారీలు, మరోవైపు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పలు విద్యాసంస్థల బస్సులు సంబంధిత శాఖ అధికారులతో సదరు యజమానుల చీకటి బంధాలను చెప్పకనే చెబుతున్నాయి. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా రవాణాశాఖలో కీలక అధికారులు ఇంతగా పెట్రేగిపోతుండటానికి రాజధాని స్థాయిలో కొందరు ప్రముఖులతో ఉన్న సంబంధాలే కారణంగా తెలుస్తోంది. తమకు అందే కోట్ల ముడుపుల్లో ప్రతీ రూపాయికి పైవారికి లెక్క చెప్పాల్సి ఉంటుందని ఆశ్శాఖలో ఓ కీలక అధికారి వ్యాఖ్యానించటం ఆశాఖలో నెలకొన్న అవినీతికి నిదర్శనమవుతోంది. అయితే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మంలో సంబంధిత శాఖ అధికారులు ఈ స్థాయిలో ఆశాఖను భ్రష్టు పట్టిస్తుండటం వెనుక రాష్ట్రస్థాయిలో కీలక అధికారుల అండదండలు మెండుగా ఉన్నట్లు ఆరోపణలున్నాయి.

**విచారణ జరిగితే కటకటాలే...**

ప్రభుత్వ శాఖల్లో చేతులు తడపడమన్నది జగమెరిగిన సత్యమే అయినా స్థానిక రవాణాశాఖలో మాత్రం ఆ స్థాయి ఎప్పుడో దాటిపోయింది. గుడినీ గుళ్ళో లింగాన్ని అన్నట్లుగా ప్రభుత్వ ఖజానాకు కన్నం వేస్తున్న తీరు సదరు అధికారుల దుస్సాహసానికి దర్పణం పడుతోంది. ఆన్‌లైన్ సేవలను ప్రోత్సహించాల్సింది పోయి ఉద్దేశ్యపూర్వకంగా ప్రైవేటు వ్యక్తుల పర్యవేక్షణలోనే ప్రతీ పని జరిగేలా అధికారులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న తీరు సర్కారుకు తీవ్ర నష్టంతో పాటు అపవాదును కూడా తెచ్చి పెడుతోంది. ఖమ్మం కార్యాలయంలో ఇప్పటి వరకు ఆన్‌లైన్ సేవల ద్వారా పూర్తి చేసిన సేవలు, ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చిన నాటి నుండి అయిన రిజిస్ట్రేషన్‌లు, మంజూరు చేసిన డ్రైవింగ్ లైసెన్స్‌లతో ఉన్నతస్థాయి విచారణ జరిగితే అసలు గుట్టురట్టు కానుంది. మరోవైపు గత మూడేళ్లుగా గ్రానైట్ లారీలు, ప్రైవేటు స్కూల్‌బస్సులపై నమోదైన కేసులు వాటి ఫిట్నెస్‌ను పరిశీలిస్తే చీకటి దందా వెలుగుచూడటంతో పాటు సదరు అధికారుల బరితెగింపు బట్టబయలు కానుంది.

# కన్నీళ్లకు కరగని రెవెన్యూ

**ఆళ్ళపల్లి, ప్రభాతవార్త :**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఆళ్ళపల్లి మండలం పాతూరు గ్రామానికి చెందిన కల్తీ సౌజన్య (20) మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. ఆళ్ళపల్లి మండలం పాతూరు గ్రామంనకు చెందిన కల్తీ సౌజన్య అదే గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తితో ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో వివాహం జరిగింది. వివాహం జరిగిన కొద్ది రోజుల వ్యవధిలోనే తండ్రి మరణించాడు. అప్పటి నుండి తీవ్ర మనోవేదనతో జీవనం సాగిస్తున్న సౌజన్య గురువారం అత్తవారి ఇంటి నుండి తన పుట్టింటికి చేరుకుని ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో వ్యవసాయ పనుల కోసం తీసుకువచ్చిన క్రిమిసంహారక మందును సేవించి అపస్మారక స్థితిలోకి చేరుకున్నది. అయితే ఆమె 6 నెలల గర్భిణీ కావడం విశేషం. అపస్మారక స్థితిలో ఉన్న సౌజన్యను గమనించిన ఇరుగుపొరుగు వారు కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన కొత్తగూడెంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకుని అత్యవసర చికిత్స నిర్వహించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సౌజన్య ఆసుపత్రిలో వైద్యం పొందుతూ పరిస్థితి విషమించి గురువారం రాత్రి 7 గంటల సమయంలో మృతిచెందింది. మృతురాలి మరణవార్త తెలుసుకున్న ఆళ్ళపల్లి మండల పోలీసులు కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**-పోస్టుమార్టం కోసం మృతురాలి బంధువులు రోజంతా జాగారం**

మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ఆళ్లపల్లి మండలం కుగ్రామం నుండి చావుబతుకుల్లో ఉన్న బిడ్డను బతుకించుకోవడం కోసం కట్టుబట్టలతో కన్నీరు మున్నీరవుతూ ఖమ్మం పట్టణానికి చేరుకున్న ఏజెన్సీ వాసులకు తన బిడ్డ తీవ్ర అన్యాయం చేసి వెళ్ళిపోయిందని శోఖిస్తూ ఉన్న కుటుంబసభ్యులకు ఆ బాధ చాలదన్నట్లుగా ఈ గర్భిణీ స్త్రీల మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించాల్సిన సమయంలో అధికారులు బాద్యతారాహిత్యంగా చేసిన తాత్సారానికి తీవ్ర విషాదంతో కుటుంబసభ్యులు మొత్తం గురువారం రాత్రి నుండి శుక్రవారం అర్ధరాత్రి వరకు నిరీక్షిస్తూనే ఉన్నారు. ఒక పక్క స్థానిక మండల పోలీసు అధికారులు పంచినామా నిర్వహించమని మండల స్థానిక రెవెన్యూ అదికారులను కోరినా ఖమ్మంలో జరిగిన సంఘటనకు మాకు ఎటువంటి సంబంధం లేదని, వర్క్‌టూరూల్ ప్రకారం సాయంత్రం 5 గంటల తరువాత మాకు ఎటువంటి సంబంధం లేదని రెవెన్యూ అధికారులు నిరాకరించడం మృతురాలి కుటుంబసభ్యులను మరింత క్షోభకు గురిచేసింది. స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఎంపీ స్వయాన ఖమ్మం కలెక్టర్‌తో మాట్లాడి వారి ద్వారా ఖమ్మం తహసిల్దార్ పంచినామా రిపోర్టు నిర్వహించినట్లు బంధువుల తెలియజేశారు. అయితే అప్పటికే శుక్రవారం రాత్రి సమయం కావడం పోస్టుమార్టం నిర్వహించాల్సిన అధికారులు ఈ సమయంలో కుదరదని శనివారం ఉదయం వరకు ఉండకతప్పదని చెప్పడంతో మృతురాలి బంధువులు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. మానవత్వం మరిచిపోయిన రెవెన్యూ అధికారులు మృతిరాలి మృతదేహంపైన అదికార జులుం చూపించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహావేశం వ్యక్తం చేస్తున్నారు.



# రైతులకు నాణ్యమైన ఆయిల్ ఫామ్ మొక్కలు సరఫరా చేయండి

**జిల్లాలో అన్ని మండలాల రైతులకు మొక్కలు అందజేస్తాం**

**జిల్లా ఉధాన్యవనశాఖ అధికారాణి అనసూయ**

**సత్తుపల్లి, అక్టోబర్ 14,ప్రభాతవార్త:**

ప్రస్తుత సీజన్‌లో పామాయిల్ పంటకు మంచి డిమాండ్ ఉన్న దృష్ట్యా రైతులకు నాణ్యమైన ఫామాయిల్ మొక్కలను సప్లయ్ చేయాలని సంంధితశాఖాధికారులను ఖమ్మం జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ అధికారిణి జి. అనసూయ కోరారు. సత్తుపల్లి మండలం రేగళ్లపాడు మరియు అశ్వారావుపేట ప్రాంతాలలో ఆయిల్ ఫెడ్ కంపెనీవారి ఆధ్వర్యంలో పెంచుతున్న మొక్కల కేంద్రం (నర్సరీ) లను శుక్రవారం ఆమె పరిశీలించారు. అక్టోబర్, నవంబర్ నెలలలో రైతులకు సరఫరా చేయాల్సిన ఆయిల్ ఫామ్ మొక్కలను ఆమె పరిశీలించి మొక్కల పెంచే నర్సరీ నిర్వాహకులకు నాణ్యత గురించి సూచనలు చేశారు. మొక్కలు 1 మీటరు ఎత్తు, 12 -14 ఆ కులు, 20- 25 సెం. మీటర్ల చుట్టు కొలత, ఒక సంవత్సరం వయస్సు కలిగి ఉన్నటువంటి మొక్కలను రైతులకు సరఫరా చేయాల్సిందిగా అనసూయ నిర్వాహకులకు సూచించారు. అనంతరం ప్రభాత వార్తతో మాట్లాడుతూ మండలంలోని రేగళ్లపాడు వద్ద 50 ఎకరాల విస్తీర్ణంలో పామయిల్ మొక్కలు పెంచుతున్నారని, ఈ నర్సరీలో 2 లక్షల మొక్కలు పెంచడం జరుగుతుందని త్వరలో ఈ నర్సరీలో పెరిగిన మొక్కలను రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. మొక్కలను జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన రైతులకు మొక్కలు సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి మండలానికి 500 ఎకరాల చొప్పున సరఫరా చేయనున్నామని ఆమె అన్నారు. రెండేళ్ల క్రితం దరఖాస్తు చేసుకున్న రైతులకు ఒక పద్దతిలో మొక్కలు ఇవ్వడం జరుగుతుందని, కొత్తగా వేరే ప్రాంతం నుంచి సాగు చేయాలని ముందుకు వచ్చిన రైతులకు కూడా ఈ మొక్కలు సరఫరా చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. సాగు చేసే ప్రతి రైతుకు డ్రిప్ ఇరిగేషన్ కలిగి ఉన్నటువంటి వారికి ఈ మొక్కలు అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. పలు ప్రాంతాలలో పోడు భూములకు సంబంధించిన వారు ఈ మొక్కలు పెంచుతున్నారని ఆమె దృష్టికి ప్రభాత వార్త తీసుకెళ్లగా,ఆయిల్ ఫెడ్, గోద్రేజ్ సంస్థలవారు ఇచ్చినటువంటి మొక్కలకే ప్రభుత్వం అందిస్తుందని బయట నుంచి తీసుకొచ్చిన మొక్కలకు సబ్సీడీ వర్తించదని ఆమె అన్నారు. ఈ పైన తెలిపిన కంపెనీలు కాకుండా బయట నుంచి మొక్కలు నాటిన సమాచారం తెలిస్తే అట్టి మొక్కలను ద్వసం చేయడం జరుగుతుందన్నారు. ఇటీవలే సింగరేణి ప్రాంతంలో బయట నుంచి తెచ్చి నాటిన మొక్కలు సైతం పీకి వేయడం జరిగిందని ఈ సందర్భంగా అనసూయ చెప్పారు. జిల్లాలో 3 వేల ఎకరాలకు బింధు సేధ్యం మంజూరైందని తెలిపారు. త్వరలో జిల్లాలో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో కల్లూరుగూడెంలో 40 ఎ కరాలలో ఒక ఫ్యాక్టరీ, కొనిజర్ల వద్ద గోద్రేజ్ కంపెనీ వారు మరో ఫామాయిల్ ఫ్యాక్టరీని నిర్మించేందుకు ముందుకు వచ్చారని అనసూయ తెలిపారు. ఆమె వెంట ఖమ్మం జిల్లా ఆయిల్ ఫెడ్ డివిజన్ మేనేజర్ బాల కృష్ణ, ఉధ్యాన వన శాఖాధికారి జి. నగేష్‌లు ఉన్నారు.

# సాగు చేసే భూముల్ని సర్వే చేయట్లే..

సిద్దారం సమీపంలోని దయ్యాలలొద్ది, పునుకుడుచెలక దారి, శివాలయం సమీపంలో 30 మంది రైతులు 166.05 ఎకరాల్లో గత ముప్పై ఏళ్లుగా సాగుచేస్తున్నట్లు వెల్లడించారు. 2012లో అటవీశాఖ అధికారులు సాగు చేయనీయకుండా అడ్డగించి 12 మందిపై కేసులు పెట్టి జైలుకు పంపారు. మళ్లీ తామే సాగు చేసుకుంటుండగా, 2020లో సాగు చేసే పోడు భూములకు ట్రెంచ్ తవ్వేందుకు అటవీశాఖ అధికారులు వస్తే పనుల్ని అడ్డుకున్నాం. దీనితో వారు 10 మందిపై కేసులు పెట్టి జైలుకు పంపారు. దీనిపై జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ గోడును విన్నవించామని తెలిపారు. స్పందించిన కలెక్టర్ వివరాలను ఐటీడీఏ పీవో పరిశీలించాలని, వారికి తగు న్యాయం చేయాలని ఆదేశించినా ఇప్పటి వరకు పట్టించుకున్న నాథుడు లేరని రైతులు అంటున్నారు. ఇదే రీతిలో చింతోనిచెలక కు చెందిన 46 మంది రైతులు సాగు చేసే వంద ఎకరాల భూమిని కూడా అటవీశాఖ అధికారులు సర్వే చేయడం లేదని రైతులు తెలిపారు. సిద్దారం భూములను గతంలో సర్వే చేసి వాటికి సంబంధించిన దస్త్రాలు కూడా ఐటీడీఏ పీవో కార్యాలయంలో ఉన్నాయని, తెలిపినా తమపై వేదింపులు చేస్తున్నారని అంటున్నారు. చింతోనిచెలక పోడు భూములకు పాత పట్టాలు ఉన్నాయని, వారివి జీపీఎస్ సర్వే కూడా పూర్తయిందని అయినా వాటిని కూడా అటవీశాఖ అధికారులు వదలడం లేదని అంటున్నారు.

**సాగు చేస్తున్నందునే పట్టాలివ్వాలంటున్నాం - లక్కినేని సురేందర్‌రావు, డీసీసీబి డైరెక్టర్,పీఏసీఎస్ అధ్యక్షుడు బేతంపూడి**

ఎన్నో ఏళ్లుగా సిద్దారంకు చెందిన 30 మంది రైతులు పోడు భూములు సాగు చేస్తున్నారు. గతంలో సర్వే కూడా చేశారు. ఆ భూములు అటవీశాఖకు చెందినవంటూ తరచూ ట్రెంచ్ తవ్వేందుకు రావడం, తర్వాత కేసులు పెట్టి జైలుకు పంపడం పరిపాటైంది. దానిపై అనేకమార్లు అడ్డుకున్నాం. అటవీశాఖ అధికారులు చేసిన తప్పుల్ని కప్పి పుచ్చుకునేందుకు రైతులపై ప్రదర్శిస్తున్నారని తెలిపారు. సిద్దారం సమీపంలోని అడవిలో పెద్దపెద్ద వేపె చెట్లను అటవీశాఖ అధికారులే నరికి అమ్ముకున్నారు. తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఈ రైతుల భూముల్ని సర్వే చేయడం లేదని, సర్వే చేసే వరకు రైతుల పక్షాన పోరాడుతామని అన్నారు.

**చేతికొచ్చిన పంటల్ని ధ్వంసం చేశారు - కొర్స ఈశ్వరయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు**

ముప్పై ఏళ్లుగా సాగు చేసుకుంటున్నాం. 2012లో, 2020లో రెండు మార్లు అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారు. గత ఏడాది చేతికొచ్చిన పత్తి పంటల్ని ట్రాక్టర్లతో దున్నించి మొక్కలు నాటే ప్రయత్నం చేస్తే అడ్డుకున్నాం. తాము సాగు చేసే భూముల్ని వారే అభివృద్ధి చేస్తున్నట్లు ప్రభుత్వ నిధుల్ని బిల్లుల రూపంలో అటవీశాఖ అధికారులు దోచుకుంటున్నారని అన్నారు. సర్వే చేసి పట్టాలు ఇచ్చే వరకు పోరాడుతూనే ఉంటామన్నారు.

**రెండుసార్లు జైలుకెళ్లాం - కొర్స మల్లయ్య, పోడు రైతు**

ముప్పై ఏళ్లుగా సాగుచేస్తుంటే రెండుమార్లు అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారు. సర్వేలు చేస్తే పట్టాలు ఇస్తారనుకుంటే తరచూ తమను వేధిస్తూ ట్రెంచ్ కొట్టేందుకు వస్తున్నారు. ఇప్పటికీ తామే సాగు చేస్తున్నాం. కొత్త జీవో ప్రకారం సర్వే చేసి తమకు పట్టా హక్కు ప్రభుత్వం కల్పించాలి. ప్రభుత్వం సానుకూలంగా ఉన్నా, అటవీశాఖ అధికారులే తప్పుడు నివేదికలతో తమని ఇబ్బంది పెడుతున్నారన్నారు.

# క్రైమ్, క్రిమినల్ ట్రాకింగ్ సిస్టమ్‌ను ప్రారంభించిన డీజీపీ

యం.మహేందర్‌రెడ్డి లాంచనంగా ప్రారంభించారు. శుక్రవారం డీజీపీ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్, పోలీస్ అధకారులు పాల్గొన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు దూసుకువెళ్తున్న తెలంగాణ పోలీస్ శాఖలో ప్రారభించిన మరో అద్భుతమైన అప్లికేషన్ క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ సిస్టమ్ (సిసిటిఎన్ఎస్ 2.0 వెర్షన్)తో నేర పరిశోధనలో మరింత నాణ్యత ప్రమాణాలు పాటించేలా ఇన్వెస్టిగేషన్ అధికారులకు మార్గనిర్ధేశం చేస్తూ సులభంగా ముందుకు సాగడానికి వీలు కల్పిస్తూ రూపొందించిన అప్లికేషన్ ద్వారా ఉత్తమ ఫలితాలు వస్తాయని, పోలీస్ అధికారులు సద్వినియోగం చేసుకోవాలని డీజీపీ సూచించారు. రాష్ట్రంలో అన్ని పోలీస్ స్టేషన్లలో అందుబాటులోకి వచ్చిన ఈ అప్లికేషన్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి సమర్ధవంతంగా వినియోగించుకొని గుణాత్మక మార్పు తీసుకురావాలని అన్నారు. ఇన్వెస్టిగేషన్ అధికారులు తమ రోజువారీ పనులు మరింత సమర్ధవంతంగా, సమయానుకులంగా నిర్వర్తించడంలో సమాయపడే సిసిటిఎన్ఎస్ 2.0 అప్లికేషన్ టిఎస్‌సిఓపిఎస్ మొబైల్ యాప్‌తో అనుసంధానించబడిందని కేసు విచారణలోఆటంకం కలగకుండా క్రమపద్ధతిలో ప్రతి కార్యకలాపంలో సులభమైన పద్ధతిలో దర్యాప్తు అధికారి మరింత ముందుకు సాగడానికి వీలు కల్పిస్తుందన్నారు.

# సుఖసంతోషాలతో ఉండాలని కార్వాచౌత్ వేడుక



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
భర్త, కుటుంబం అంతా సుఖసంతోషాలతో ఉండాలని పట్టనంలోని పరదేశీ, మార్వాడీ, గుజరాతీ కుటుంబాలకు చెందిన మహిళలు కార్వాచౌత్ పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పరివారం ఆనందంగా ఉండాలని ఎటువంటి ఇబ్బందులు ఎదరవ్వకూడదంటూ దీపాలను వెలిగించి చంద్రుడికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ పర్వదినాన్ని పట్టణంలోని 15,16,ఆమ్‌బజార్, నెం.2బస్తీలలో వేడుకగా జరిపారు. రోజంతా భక్తిశ్రద్ధలతో పూజలను చేయడంతో పాటు ఉపవాస దీక్షలను చేశారు. రాత్రి సమయంలో చంద్రుడికి పూజలను నిర్వహిస్తూ తమ కోరికలను తీర్చాలంటూ వేడుకుంటారు. సాంప్రదాయంగా వస్తున్న ఈ పండుగను ప్రతి యేటా ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకుంటామని తమ కోరికలను ఆ భగవంతుడు తీర్చుతాడని మహిళలు పేర్కొంటున్నారు.

## పాత గుండాలపాడులో సెంట్రల్ మలేరియా టెక్నికల్ టీం పర్యటన



ములకలపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :
సెంట్రల్ మలేరియా విభాగం నుంచి ఐదుగురు టెక్నీషియన్లతో కూడిన ఢిల్లీ బృందం ములకలపల్లి మండలంలో పాతగుండాలపాడు పంచాయతీలో శుక్రవారం పర్యటించింది. ఈ బృందంలో మలేరియాకు సంబంధించి వివిధ రకాల రాపిడ్ టెస్టింగ్ కిట్‌ల పనితీరుపై పరిశోధన, మలేరియా పరీక్షలకు వాడే అర్సిటినేట్ మాత్రలతో కూడిన ట్రీట్‌మెంట్ కిట్‌పై పరిశోధన నిమిత్తం వీరి పర్యటన సాగింది. ఆ పంచాయతీలోని గ్రామాల్లో ప్రజల నుంచి రక్తనమూనాలు సేకరించి ర్యాపిడ్ టెస్ట్ కిట్‌ల పనితీరును పరిశీలించారు. 200 మందికి పైగా ప్రజల నుంచి రక్త నమూనాలు సేకరించారు. ఈ బృందంతో పాటు జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జేతురామ్, పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ హనుమంతరావు, ఏఎన్ఎం రమాదేవి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:
తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో ఉన్న నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ చేసేందుకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ అధికారులు తెలిపారు. 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పూర్తి బయోడేటా, అర్హత పత్రాలతో ధరఖాస్తులు సమర్పించాలని సూచించారు. కొత్తగూడెంలోని బాలుర పాఠశాలలో, కళాశాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్ కోసం స్త్రీ, పురుషులు డిగ్రీ, పీజీడీసీఏ చేసిన వారు అర్హులు. ఇల్లెందులోని బాలుర కళాశాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్ సెక్యూరిటీ గార్డు, ఆఫీస్ సబార్డినేటర్, హౌస్ కీపింగ్, ప్లంబర్ కం ఎలక్ట్రీషియన్ పోస్టులకు ధరఖాస్తులు చేసుకోవాలని, మరింత సమాచారం కోసం 08744-241741 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## పంట రుణాలు రెన్యూవల్ చేసుకోవాలి

పినపాక, ప్రభాతవార్త :
రైతులు పంటల నిమిత్తం బ్యాంకు నుండి పొందిన రుణాలను సకాలంలో రెన్యూవల్ చేసుకోవాలని ఏడూళ్ళ బయ్యారం ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ వేణుగోపాల్ అన్నారు. సీతంపేట పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ ఋణాలపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీతో సంబంధం లేకుండా రైతులు ప్రతి సంవత్సరం బ్యాంకులో పొందిన వ్యవసాయ ఋణాలను ఏటా రెన్యువల్ చేసుకుని బ్యాంకులకు సహకరించాలని అన్నారు. ఈ విధంగా రెన్యువల్ చేసుకున్నట్లయితే ప్రభుత్వం అందించే వడ్డీ, సబ్సిడీకి ఆయా రైతులు అర్హులవుతారని అన్నారు. రైతులు ఋణాలు పొంది రెన్యువల్ చేసుకోకుండా బ్యాంకుకు రాకపోవడం మూలంగా వారిపై అధిక వడ్డీ ఆర్థిక భారం పడుతుందని, రుణమాఫీకి, రెన్యువల్స్‌కి ఎటువంటి సంబంధం ఉండదని, అన్నారు. ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకున్నట్లయితే జమ ఖాతాలలో మిగిలిన నగదు లావాదేవీలు జరిగిన ఎలాంటి సమస్యలు తలెత్తవని అన్నారు. రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్న పూర్తి వివరాలకు ఏడూళ్ళబయ్యారం ఎస్‌బీఐ బ్రాంచ్‌లో సంప్రదించాలని తెలిపారు.

## నేడు ఇల్లెందులో విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:
నేడు ఇల్లెందు పరిధిలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు ఉన్నందున ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సుదిమళ్ల, హనుమంతులపాడు, ఆజాద్‌నగర్, సంజయ్‌నగర్, ఇందిరానగర్, మార్కెట్ యార్డ, నెం.2బస్తీ, 11, 12, 13, 14, 15 వార్డులతో పాటు ఆమ్‌బజార్, గవర్నమెంట్ హాస్పిటల్, బుగ్గవాగు బ్రిడ్జి, కాళీమాత గుడి, మరియూ రూరల్‌లో రొంపేడు, బజ్జాయిగూడెం, టేకులగూడెంలలో సైతం విద్యుత్తు సరఫరా నిలిపివేదయం జరుగుతుందని ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు.

## 20 లీటర్ల నాటుసారా స్వాధీనం -నలుగురిపై కేసు నమోదు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
మండల పరిధిలోని సీతానగరం, పెద్దనల్లబెల్లి గ్రామాలలో నాటుసారా విక్రయాలు జరుపుతున్న వ్యక్తులపై భద్రాచలం ఎక్సైజ్ సీ.ఐ రహీమున్నీసాభేగం తన సిబ్బందితో కలిసి శుక్రవారం దాడి చేశారు. అక్రమంగా నాటుసారా అమ్ముతున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అనంతరం వీరిని దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది ఎస్సై మురళీకృష్ణ, శ్రవంతి, రాము, ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

## హెడ్‌కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ



కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:
అనారోగ్యంతో మరణించిన హెడ్‌కానిస్టేబుల్ కుటుంబానికి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ చెక్కును అందించారు. గత ఏడాది సెప్టెంబర్ నెలలో అనారోగ్యంతో మణుగూరు పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రవీందర్ మృతి చెందగా కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును ఎస్పీ ఇచ్చారు. నిరంతరం విధుల్లో నిమగ్నమై శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడే పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల కూడా శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్‌షాక్‌కు గుర్రై పాడిగేదె మృతి

నేలకొండపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:



జ్ఞవంగాపురంతండా గ్రామంకు చెందిన భూక్య నర్సింహారావు అనే రైతుకు చెందిన సూడి పాడిగేదె శుక్రవారం గ్రామ సమీపంలోని మిర్చితోటకు ఉన్న ఇనుప కంచెకు కరెంట్ సరఫరా అవ్వడంతో విద్యుత్‌షాక్‌కు గుర్రై మృతి చెందింది. మృతి చెందిన పాగడిగేదె విలువ రూ.60వేలు ఉంటుందని అంచనా. తనకు తగిన న్యాయం చేయాలని భాదిత రైతు నర్సింహారావు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

## యువకుని ఆత్మహత్యాయత్నం

మధిర, అక్టోబర్ 14, ప్రభాతవార్త :



రైలు కిందపడి ఆత్మహత్యాయత్నాఇకి ప్రయత్నించిన విద్యార్థిని రక్షించి ఆస్పత్రికి తరలించిన సంఘటన శుక్రవారం మధిరలో జరిగింది. ఇది సంబంధించి మధిర జీఆర్పీ రైల్వే అవుట్ పోస్ట్ ఇన్‌చార్జీ వేణుగోపాల్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం గ్రామానికి చెందిన రేసోజు లోకేష్ (18) ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఇతను శుక్రవారం మధిరకు వచ్చి మధిర నుండి విజయవాడ వైపు వెళ్ళే టౌన్ లైన్ రైల్వే లైన్ ట్రాక్‌ను గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్యయత్నానికి యత్నించాడు. విషయాన్ని తెలుసుకున్న మధిర రైల్వే జీఆర్పీ అవుట్ పోస్ట్ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్పీఎఫ్ ఏఎస్ఐ ప్రసన్న కుమార్, కానిస్టేబుల్ ఉదయ్‌లు ఆర్‌కె ఫౌండేషన్ రిస్క్యూటీం దోర్నాల రామకృష్ణ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గాయాలపాలైన యువకుడ్ని రెండు కిలోమీటర్ల దూరం తీసుకువచ్చి 108 సిబ్బంది సహాయంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అతన్ని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి వైద్యులు సిఫారసు చేశారు.

## జాతీయ మహాసభలకు వెళ్లిన సిపిఐ నాయకులు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
విజయవాడలో జరుగుతున్న 24వ సిపిఐ జాతీయ మహాసభలకు ఇల్లెందు నుంచి 9 బస్సుల్లో నాయకులు కార్యకర్తలు శుక్రవారం వెళ్లారు. బస్సులను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.సారయ్య, ఏపూరి బ్రహ్మం బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు వివిధ ప్రాంతాల నుంచి తొమ్మిది ప్రత్యేక రైళ్లలో విజయవాడకు నాయకులు, కార్యకర్తలు వస్తున్నారని అన్నారు. జాతీయ మహాసభలతో విజయవాడ ప్రాంతమంతా ఎర్రజెండాలతో నిండిపోనుందని అన్నారు. సుమారు 30 దేశాల నుంచి ప్రతినిధులు ఈ మహాసభకు వస్తున్నారని తెలిపారు. దేశ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రదర్శనతో ఈ మహా సభ ప్రారంభం కానుందన్నారు. భవిష్యత్తులో సిపిఐ దేశానికి దిక్సూచిగా మారనుందని పేర్కొన్నారు. దేశంలోని ప్రాంతీయ పార్టీలన్నింటిని కలుపుకుని ముందుకు పోతామని ఎన్డీయే ప్రభుత్వాన్ని కూల్చడం ఖాయమన్నారు. రాష్ట్రంలో దేశంలో సిపిఐకి పూర్వవైభవం రానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ, మండల కార్యదర్శులు బందం నాగయ్య, ఉడుత ఐలయ్య, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు యండి నజీర్ అహ్మద్, కమటం చంద్రకళ, మోజేశ్, శంశుద్దీన్, కౌన్సిలర్ కుమ్మరి రవిందర్, చాట్ల గణపతి, గుగులోత్ కృష్ణ, మంచాల వెకంటేశ్వర్లు, వడ్డ శ్రీనివాస్, పాల్గొన్నారు.

MAMATA COLLEGE & SCHOOL OF NURSING
(Attached to MAMATA MEDICAL COLLEGE)
Mamata General Hospital Campus, KHAMMAM.
CONTACT NOs: 08742-295836, 9010833707
★ ADMISSION NOTIFICATION ★
Adimissions are open for M.Sc. (Nursing), B.Sc.(Nursing) & GNM courses under management quota for the academic year 2022-23
M.Sc.(Nursing) 2 Years PG Course
In OBG, Child Health, Medical Surg., Community Health & Psychiatric Nursing.
Eligibility : Male candidates are also eligible
B.Sc. (Nursing) with 1 year experience after registration.
B.Sc.(Nursing) 4 Years Degree Course
Eligibility : 10+2 with Biology, Physics, Chemistry & English with minimum of 45% aggregate marks. In case of SC/ST candidates 5% relaxation.
Age : 17+ as on 31-12-2022 and upper age limit 35 yrs. for SC/ST candidates 38 yrs.
G.N.M. 3 Years Diploma Course
Eligibility : 10+2 with 40% aggregate marks (or) 10+2 vocational ANM. 5% relaxation for SC/ST candidates.
Age : 16 years as on 30-06-2022 and upper age limit 35 years.
Last Date for Submission of application is 22-10-2022 by 2 PM
For other details contact the above address.
Dt : 14-10-2022 Sd/- PRINCIPAL




## రుద్ర సహిత నవచండీ యాగం బ్రోచర్ ఆవిష్కరణ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



రుద్ర సహిత నవ చండీయాగ బ్రోచర్‌ను సారపాకలోని జలగం చంద్రశేఖర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వాహకులు ఆవిష్కరించారు. మండల పరిధిలోని తాళ్ళగొమ్మూరు పంచాయతీ పరిధిలోని శ్రీసత్యనారాయణస్వామి ఫంక్షన్‌హాల్ నందు నవంబర్ 11వ తేదీ నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ యాగం గూర్చిన వివరాలను నిర్వహకులకు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ .. ప్రపంచ శాంతికి అందరూ సుఖశాంతులతో జీవించాలని, సంకల్పంతో చేస్తున్న ఈ యాగానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ యాగాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నిర్వాహకులు ఊటుకూరి రమణమూర్తి, జలగం జగదీష్, గంగిరెడ్డి నాగర్జునరెడ్డి, కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ డ్రామాలో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన మైనార్టీ గురుకుల బాలికలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలు కొత్తగూడెం సింగరేణి పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో ఏకపాత్రాభినయం, సైన్స్ డ్రామా విభాగాలలో జిల్లా స్థాయి ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ గీతాజ్యోతి విద్యార్థులను అభినందించారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించడంతో పాటు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక కావడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినిలు రాష్ట్ర స్థాయిలో పాఠశాలలకు గుర్తింపు తేవడంలో కృషిచేసిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని చిన్నబండిరేవు గ్రామంలో పేకాట స్థావరంపై శుక్రవారం దుమ్ముగూడెం పోలీసులు దాడి చేశారు. చిన్నబండిరేవు గ్రామంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం అందుకున్న దుమ్ముగూడెం పోలీసులు సీ.ఐ దోమల రమేష్ ఆదేశాలతో పేకాట స్థావరంపై దాడి చేయగా కొందరు వ్యక్తులు పారిపోగా వెంబడించి అందులో ఆరుగురు వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.5వేల నగదు, ఒక మోటారు సైకిలు, 104 పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు, అదుపులోకి తీసుకున్న వ్యక్తులతో పాటు మోటార్ వెహికల్‌ను పోలీసు స్టేషన్‌కు తరలించారు. దీనిపై దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 'చేతుల' శుభ్రతతోనే ఆరోగ్యం

**-నేడు అంతర్జాతీయ హ్యాండ్‌వాష్‌డే**

**-సురక్షితమైన జీవితానికి చేతులు శుభ్రపరుచుకోవడం ఎంతో ముఖ్యం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తరుచూ చేతులు శుభ్రంగా చేసుకోవడం వలన ఎంతో ఆరోగ్యకరంగా జీవించవచ్చునని ప్రపంచ ఆరోగ్య సంస్థ, పలు జాతీయ ఆరోగ్య సంస్థలు చెబుతున్నాయి. మనం తినే ఆహారం ముందు 20 సెకన్ల పాటు సమయం కేటాయించి చేతులు శుభ్రపరచడం వలన ఎంతో ఆరోగ్యకరంగా ఉండవచ్చునని పలు సంస్థలు చెబుతున్నాయి. అక్టోబర్ 15వ తేదీ అంతర్జాతీయ హ్యాండ్ వాష్ డేగా ప్రకటించారు. ఈ హ్యాండ్‌వాష్ డే కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో నిర్వహించాలని గతంలో ప్రభుత్వం పాఠశాలు ఇచ్చింది. 20 సెకన్ల పాటు ఏడు సూత్రాలను పాటించి, ముఖ్యమైన ఏడు సందర్భాల్లో చేతులు శుభ్రం చేసుకోవడం వలన విరోచనలు, నిమోనియా, కోవిడ్ 19 నుండి రక్షణ పొందవచ్చునని, 20 సెకర్ల పాటు చేతులను శుభ్రపరుచుకోవడం వలన కొన్ని వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని, పలు జాతీయ ఆరోగ్య సంస్థలు తెలుపుతున్నాయి.



ముఖ్యంగా దగ్గు లేదా తుమ్ములు తరువాత అనారోగ్యగ వ్యక్తికి సపర్యాలు చేసే ముందు .. చేసిన తరువాత, కలుషితమైన వివిధ ఉపరితలలను తాకినప్పుడు బయటకు వెళ్ళి, ఇంటికి తిరిగి వచ్చిన తరువాత, ఆహారాన్ని తయారు చేసే ముందు, తినడానికి ముందు, మరుగు దొడ్డిని ఉపయో గించిన తరువాత, చెత్త మరియు వ్యర్థాలను పారవేసిన తరువాత 20 సెకన్ల పాటి చేతు లను శుభ్రపరుచుకోవాలని పలు ఆరోగ్య సంస్థలు తెలిపారు. క్రిములను కాదు ఆరాహాన్ని తినాలని, సబ్బులతో చేతులను శుభ్రపరుచుకోవడం వలన క్రిములకు దూరంగా ఉండవచ్చునని, లేని పరిస్థితులలో వ్యాధికారక క్రిములు చేతుల ద్వారా శరీరంలోకిప్రవేశించి అనారోగ్యం పాలయ్యే సమస్యలు తలెత్తుతాయని పలు సంస్థలు హెచ్చరిస్తున్నారు.

**-బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో**

మండల పరిధిలోని బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రతిసంవత్సరం హ్యాండ్ వాష్ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు ఆహారం తినే ముందు చేతులను శుభ్రపరిచేవిధానాన్ని బోర్డుల రూపంలో ఉంచి విద్యార్థులకు అవగాహనక కల్పింటుంటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు విద్యార్థులకు చేతుల శుభ్రపరిచే విదానాన్ని అవగాక కల్పించి పర్యవేక్షింస్తుంటారు. ప్రతి సంవత్సరం హ్యాండ్ వాష్ డే సందర్భంగా పాఠశాలలో హ్యాండ్ వాష్



డేను నిర్వహించి విద్యార్థులకు చేతులు శుభ్రపరుచుకోవడం పట్ల అవగాహన కల్పించి పర్యవేక్షిస్తుంటారు.

## ఘనంగా రామయ్య నిత్యకళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేల తాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## విజయవాడకు బయలు దేరిన సీపీఐ శ్రేణులు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 24వ జాతీయ మహాసభలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో జరుగుతున్న సందర్భంగా శుక్రవారం భద్రాచలం పట్టణం నుండి ఆర్టీసీ బస్సుల్లో, ప్రైవేటు వాహనాల్లో అధిక సంఖ్యలో విజయవాడకు కదిలివెళ్ళారని సీపీఐ పట్టణ కార్యదర్శి అకోజు సునీల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



## సోందె అర్జమ్మ మరణం సీపీయం పార్టీకి తీరనిలోటు

**-మాజీ వార్డుమెంబర్ సోందె అర్జుమ్మ మృతి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సీపీయం పార్టీ సీనియర్ నాయకురాలు మారాయిగూడెం గ్రామపంచాయతీ మాజీ వార్డుసభ్యురాలు లచ్చిగూడెం గ్రామానికి చెందిన సోందె అర్జమ్మ (48) మృతి సీపీయం పార్టీకి తీరనిలోటని మాజీ డీసీసీబీ చైర్మన్ యలమంచి రవికుమార్ అన్నారు. మండల పరిధిలోని లచ్చిగూడెం గ్రామంలో అర్జెమ్మ మృతదేహాన్ని శుక్రవారం సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ .. ఉమ్మడి మారాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో మహిళాసంఘం నాయకురాలుగా సీపీయం పార్టీ అభివృద్ధికి గ్రామపంచాయతీ అభివృద్ధికి వార్డుసభ్యురాలుగా పనిచేసి ఎనలేని కృషి చేసిన వ్యక్తి అర్జెమ్మ అని కొనియాడారు. ఆమె స్పూర్తితో కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో సీపీయం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, మర్మం చంద్రయ్య, బొలి సూర్య చంద్ర రావు, సరియం రాజమ్మ, సర్పంచ్ టి.తిరుపతిరావు, ఎంపీటీసీ పెనుబల్లి సీతమ్మ, మృతురాలి భర్త మాజీ సర్పంచ్ సోందెఅర్జున్, చింతూరు సీపీయం మండల కార్యదర్శి సురేష్, పెనుబల్లి ప్రసాద్, శీలం రమేష్, కల్లూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆకలి తీర్చడమే వరల్డ్ ఫుడ్‌డే ప్రధాన లక్ష్యం



*కొత్తగూడెం, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:*

ప్రపంచ ఆకలి తీర్చడమే వరల్డ్ ఫుడ్ డే ప్రధాన లక్ష్యమని జిల్లా అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు అన్నారు. డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో ప్రపంచ ఆహార దినోత్సవ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆకలి అన్నింటికంటే పెద్ద మహమ్మారి అని అన్నారు. మహిళలు సురక్షితమైన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, గర్బిణీలు సురక్షితమైన పౌష్టికాహారం తీసుకోవాలని, అందుకుగాను అంగన్‌వాడీ టీచర్లు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి టీఎన్‌ఎస్ ప్రసాద్, డీడబ్ల్యూవో వరలక్ష్మి, అన్నామణి, డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, కృష్ణ, శ్రీనివాసులు, ఉమామహేశ్వరరావు, శ్రీరాం, బాషా, జూలూరి రఘుమాచారీ, జుగల్ కిషోర్, బాలు, అంగన్‌వాడీ టీచర్లు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన డీఎస్పీ



*సుజాతనగర్, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:*

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 16న జరిగే గ్రూప్1 పరీక్ష నిర్వహణలో భాగంగా మండలంలోని వేపలగడ్డలో ఉన్న అబ్దుల్‌కలాం ఇంజనీర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, లైజనింగ్ అధికారి తహసీల్దార్ సునీల్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. పరీక్షకు 696 మంది విద్యార్థులు హాజరవుతుండగా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. హాజరయ్యే అభ్యర్థుల వాహనాలు పార్కింగ్ చేసేందుకు చేసిన స్థలంతో పాటు సీసీ కెమేరాలు ఏర్పాటు, బయోమెట్రిక్ ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్ష నిర్వహణ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రమా కాంత్, ఎస్సై తిరుపతి డైరెక్టర్‌లు పరిటాల చంద్రశేఖర్, నరసింహారావు, ప్రిన్సిపల్ సీతారాంప్రసాద్, ఏవో శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు భారీగా తరలిన శ్రేణులు



*కామేపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం నుండి సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, జనసేవా దళ్‌టీమ్ సభ్యులు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ మహానగరంలో సీపీఐ ఆల్ ఇండియా మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు భారీగా తరలివెళ్లారు. మండల పార్టీ కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఏపూరి లతాదేవి, సీనియర్ నేతలు బండి శ్రీను, కన్నమాల వెంకన్న, ఎస్ఎంసి కమిటి చైర్మెన్ అమిరిబోయిన తిరపయ్య, రజిత ఆధ్వర్యంలో బస్సులు, వివిధ వాహనాల్లో తరలివెళ్లారు. తొలుత మండలకేంద్రంలో రెడ్‌షర్ట్‌లు ధరించి భారీ ప్రదర్శన నిర్వహించారు. జనసేవా దళ్ టీమ్ సభ్యులు కవాత్తు నిర్వహించారు. బహిరంగ సభకు తరలివెళ్లిన వారిలో మోసం యుగంధర్, నాగేశ్వర్‌రావు, దుంపటి వీరయ్య, కమ్మ నాగయ్య, మంగయ్య, వంకాయలపాటి ప్రసాద్, పుచ్చకాయల వెంకటకృష్ణ, శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## పోడు సర్వేలలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, మండల అధికారులు



*పినపాక, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల సమస్యలు పరిష్కరించడానికి అటవీ శాఖ అధికారులతో పోడు సర్వేలు నిర్వహిస్తుందని, అమరారం, మల్లారం, పోట్లపల్లి, గడ్డిగూడెం, సింగిరెడ్డిపల్లి, జగ్గారం గ్రామాల గిరిజనులు పోడు కొట్టుకుని సాగు చేసుకుంటున్న భూములను గుర్తించి అటవీ శాఖ అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని, సర్వే కార్యక్రమంలో మండల ఎంపీపీ గుమ్మడి గాంధీ శుక్రవారం పాల్గొని పోడు భూమి సాగుదారులకు అవగాహన కల్పించారు. అటవీశాఖ అదికారులు నిర్వహిస్తున్న పోడు భూముల సర్వే కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి జీ.శ్రీనివాసులు, మండల పంచాయతీ అధికారి బత్తిని శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ .. అర్హులైన ప్రతి ఒక్క రైతుకు ప్రభుత్వం పోడు భూమి హక్కుపత్రాలు అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు తోలెం కళ్యాణి, మొగిలిపల్లి నరసింహారావు, ఎంపీటీసీ ఖాయం శేఖర్, అటవీశాఖ అదికారులు పోడు రైతులు, ఎఫ్ఆర్‌సీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రోల్‌ప్లే, సైన్స్ డ్రామాలో రాష్ట్రస్థాయి పోటీలకు బూర్గంపాడు మైనార్టీ స్కూల్ విద్యార్థులు



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:*

భారతీయ సంస్కృతి, కళలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు అన్నారు. జిల్లాస్థాయి రోల్‌ప్లే, సైన్స్ డ్రామా పోటీలు స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాలలో జరిగాయి. జిల్లాస్థాయి పోటీలకు మొత్తం 9 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొన్నారు. సైన్స్ డ్రామాలో బూర్గంపాడు మైనార్టీ స్కూల్ విద్యార్థులు బహుమతి సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 19న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమస్థానం సాధించిన పాటశాలలు పాల్గొంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీఎస్‌సీ కో ఆర్డినేటర్ సంపత్‌కుమార్, న్యాయ నిర్ణేతలు రోషయ్య చౌదరి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రాజ్యలక్ష్మికి సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డు

*కామేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో కీలకపాత్ర పోషిస్తున్న కామేపల్లి మండలం కొత్తలింగాల సాయి వివేకభారతి స్కూల్ ప్రిన్సిపాల్ కొమ్మినేని రాజ్యలక్ష్మికి శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో నిర్వహించినకార్యక్రమంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డు ను ప్రధానం చేశారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమ్మద్ అలీ, శాసన సభ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనచారి, ప్రైవేట్ స్కూల్ యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు, ట్రస్మా గౌరవ సలహాదారులు పరంజ్యోతి, శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ అమరేష్ లు ఆమెకు సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డు ను అందజేశారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో కరస్పాండెంట్ కొమ్మినేని వెంకటేశ్వర రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు రాజ్య లక్ష్మిని అభినందించారు. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.....గత 23సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు కృషి చేసినందకు అవార్డు రావడం చాలా గర్వంగా ఉందని, ఈ అవార్డు నాకు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. అవార్డు ప్రధానం చేసిన శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు.




## హైకోర్టు ఏజీపీగా ఇల్లూరుకు చెందిన మణికుమార్ నియామకం

*మధిర, అక్టోబర్ 14, ప్రభాతవార్త :*



మధిర మండలం ఇల్లూరు గ్రామానికి చెందిన సీనియర్ హైకోర్టు న్యాయవాది చాట్ల మణి కుమార్ సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా (ఏజీపీ) గా నియమితుల య్యారు. ఈ మేరకు హైకోర్టు రిజిష్టర్ విడుదల చేసిన ఉత్తర్వుల మేరకు మూడేళ్ళ కాల పరిమితివరకు ఈయన ఈ పదవిలో కొనసాగనున్నారు. మణికుమార్ విద్యాభ్యాసం ఇల్లూరు గ్రామంలో ప్రాథమిక విద్య పూర్తి కాగా, మధిర ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో ఇంటర్, డిగ్రీ విద్యను అభ్యసించారు. అనంతరం ఉస్మానియా యూనివర్శిటీ లా క్యాంపస్‌లో న్యాయవాద విద్యను పూర్తి చేశారు. తొలి నుండి హైకోర్టులోనే న్యాయవాదిగా పనిచేస్తున్నారు. యువకుడిగా విద్యావంతునిగా సాధారణ అణగారిన నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా సామాజిక బాధ్యతలతో పాటు న్యాయ సేవా కార్యక్రమాలలో తన వంతు బాధ్యతను నిర్వసిస్తూ మణికుమార్ ముందుకు సాగేవారు. ఈయన ఏజీపీగా నియమితులు కావడం పట్ల తన స్వగ్రామం ఇల్లూరుకు చెందిన మిత్రులు కుటుంబ సభ్యులు మధిర పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ మణికుమార్‌ను అభినందించారు.

## పాఠశాలలను సందర్శించిన డిఇఓ



*మధిర, అక్టోబర్ 14, ప్రభాతవార్త :*

పాఠశాలల్లో విద్యార్థుల్లో ప్రతిభ పాఠవాలను పెంపొందిస్తూ మెరుగైన ఫలితాలు సాదన దిశగా హెచ్ఎంలు, ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని డీఈవో యాదయ్య ఆదేశించారు. శుక్రవారం ఆయన మండలంలోని మహాదేవపురం, జిలుగుమాడు ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన ఏర్పాట్లను స్వయంగా తనికీ చేసిన ఆయన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యత కూడిన భోజనాన్ని అందించాలని సంబంధిత వర్కర్లకు సూచించారు. స్వయంగా తరగతి గదులకు వెళ్ళిన ఆయన తరగతిలో బోధన అంశాలపై విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో రికార్డులను ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. ఉపాధానయులు సమయపాలన పాటిసూనత విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించాలని అన్నారు. ప్రభుత్వం ఈ ఏడాది కూడా 10వ తరగతి పరీక్షలను ఆరు పేపర్లకే పరిమితం చేసినదని, దీనిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించాలని సూచన చేశారు. ఆయన వెంట మధిర మండల విద్యాశాఖాధికారి వై ప్రభాకర్ ఉన్నారు.

## గోపాలమిత్ర పశువైద్య శిబిరం విజయవంతం

*కామేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

పింజరమడుగు గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో శుక్రవారం గోపాలమిత్ర పశువైద్య శిబిరంను విజయవంతంగా నిర్వహించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ గోపికృష్ణ సారధ్యంలో నిర్వహించిన శిబిరంలో చూడు కట్టని, ఎదకు రాని, గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు చికిత్స చేశారు. అవసరమైన మందులను కూడా పంపిణీ చేశారు. పశువైద్య శాఖ పరంగా అందిస్తున్న సేవలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో సర్పంచ్ గుగులోతు దేవి, ఏడి ఈఓ డిఎల్‌డిఏ డాక్టర్ కిషోర్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ నరసింహారావు, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, గుగులోత్ బాషానాయక్, అనంతరాములు, గోపాలమిత్ర లక్ష్మయ్య, ధర్మ పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ భవనాన్ని పరిశీలిస్తున్న విప్

కొత్తగూడెం, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:



నిర్మాణం పూర్తైన జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు పరిశీలించారు. రైటర్‌బస్తీలోని ఎల్ఐసీ కార్యాలయం పక్కన నూతనంగా నిర్మించిన ఈ కార్యాలయాన్ని సందర్శించి మాట్లాడారు. దేశంలోనే అత్యంత బలమైన పార్టీ టీఆర్ఎస్ అని అన్నారు. రాష్ట్ర ప్రజలు పార్టీని గుండెల్లో పెట్టుకొని రెండుసార్లు అధికారం కట్టబెట్టారని, పార్టీ కార్యాలయాలను నిర్మించిందన్నారు. కార్యకర్తల సమస్యలు తెలుసుకోవడానికి, జిల్లా కేంద్రానికి వచ్చిన వారికి కార్యాలయం అండగా ఉంటుందన్నారు. త్వరలోనే సీఎం చేతుల మీదుగా ప్రారంభిస్తారన్నారు.



## దేశానికి కమ్యూనిస్టుల అవసరం ఏర్పడింది

### - ర్యాలీని ప్రారంభించిన సాబీర్‌పాషా

కొత్తగూడెం, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:

దేశానికి ప్రస్తుతం కమ్యూనిస్టుల అవసరం ఏర్పడిందని సీపీఐ జిల్లా కార్యదర్శిసాబీర్‌పాషా అన్నారు. విజయవాడలో సీపీఐ జాతీయ మహాసభలకు భారీగా సీపీఐ శ్రేణులు, నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ప్రైవేట్ వాహనాల్లో బయల్దేరి వెళ్లారు. ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిస్టుల అవసరం ఎంతైనా ఉందని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, మతోన్మాద దాడులు, హత్యలు, ధరల పెరుగుదలతో ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవరగ్గ సభ్యులు బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, ముత్యాల విశ్వనాథం, దుర్గరాశి వెంకటేశ్వర్లు, వై.శ్రీనివాసరెడ్డి, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, పూర్ణచంద్రరావు, వీరస్వామి, దమ్మాలపాటి శేషయ్య, వంగా వెంకట్, బాదావత్ వెంకన్న, దస్రు, గెద్దాడు నగేష్, రత్నకుమారి, కొమారి హన్మంతరావులు పాల్గొన్నారు.




# బదిలీ వర్కర్ అభ్యర్థులకు కౌన్సిలింగ్

కొత్తగూడెం, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:

సింగరేణిలో 665 బదిలీ వర్కర్ (అండర్ గ్రౌండ్) ఎస్టీ స్పెషల్ డ్రైవ్‌లో నియమితులైన అభ్యర్థులకు సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం కౌన్సిలింగ్ ప్రక్రియను నిర్వహించారు. మొదటి విడతలో 310 మంది అభ్యర్థులకు ఆఫీస్ ఆర్డర్ ఇచ్చారు. రెండో విడతలో 180 మంది హాజరుకావాలని సమాచారం ఇవ్వగా, 172 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఒస్థ నిర్వహించిన బదిలీ వర్కర్ రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించినందుకు జీఎం పర్సనల్ ఆనందరావు అభినందనలు తెలిపారు. సింగరేణిలో ఉద్యోగం పొందుతున్న ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా పనిచేసి తమ కుటుంబానికి, సింగరేణి సంస్థ



అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు డీజీఎం పర్సనల్ అజయ్‌కుమార్, డీజీఎం పర్సనల్ హెచ్ఆర్‌డీ మంచాల శ్రీనివాస్, ఏజీఎం ఐఈ బొజ్జా రవి, పర్సనల్ మేనేజర్ వరప్రసాద్, డీవైపీఎం సీవీవీఎస్ మూర్తిలు పాల్గొన్నారు.

## కరాటేలో శ్రీచైతన్య విద్యార్థి ప్రతిభ

పాల్వంచ, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీచైతన్య స్కూల్‌కి చెందిన ఒకటో తరగతి విద్యార్థి తనూష్‌రామ్ చౌదరి గత నెల 25న హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనపర్చి మొదటిస్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ పాల్గొని చిన్నారికి అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌లు శ్రీధర్, శ్రీవిద్య, డీజీఎం చేతన్, డీన్ నాగేశ్వర్‌రావు, నరేష్, వర్ధిని, శిరీషలు పాల్గొన్నారు.

## గుర్తింపుసంఘం ఎన్నికల్లో బీఎస్ఎన్ఎల్ఈయూ ఘన విజయం

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:



బీఎస్ఎన్ఎల్ నాన్ ఎగ్జిక్యూటీవ్ ఉద్యోగుల గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఎస్ఎన్ఎల్ఈయూ ఘన విజయం సాధించింది. దేశవ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో, దేశ వ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ ఈ విజయకేతనం ఎగురవేసింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 91 ఓట్లకు గాను బీఎస్ఎన్ఎల్ఈయూకు 52 ఓట్లు వచ్చాయి. ఈ సందర్భంగా నాయకులు సంబురాలు నిర్వహించారు. శివరాంజీ, సందీప్, వెంకటేశ్వర్లు, నిరంజన్, రాంకుమార్, శ్రీనివాసరావు, స్వరూప, సీత, సుజాత, జయంత్‌రావు, రమేష్, శ్రీణివాసరావు, సత్యనారాయణ, సువర్ణరాజులు పాల్గొన్నారు.

## కారును ఢీకొట్టిన కంటైనర్ లారీ

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:



ముందు వెళ్తున్న కారును వెనుక నుంచి వస్తున్న కంటైనర్ లారీ ఢీకొట్టిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని రేగళ్ల క్రాస్‌రోడ్ వద్ద కారును కంటైనర్ లారీ ఢీకొట్టింది. దీంతో కారు అడ్డంగా తిరిగింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. దీంతో కంటైనర్ డ్రైవర్ పారిపోయాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

## ఈసీఐఎల్ ఆధ్వర్యంలో సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం

కొత్తగూడెం, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:



ఎలక్ట్రానిక్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్), ఆలింకో సంస్థల సహకారంతో జిల్లా సంక్షేమశాఖ కార్యాలయంలో శుక్రవారం దివ్యాంగులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరాన్ని నిర్వహించారు. ఎంపిక శిబిరంలో ఎంపిక చేసిన దివ్యాంగులకు ఉపకరణాలు అందజేస్తామని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి వరలక్ష్మీ తెలిపారు. మూడు చక్రాల సైకిల్స్, వినికిడి యంత్రాలు, కృత్రిమ అవయవాలకు మొత్తం 577 మంది ఎంపిక అయ్యారని, వీరందరికీ త్వరలో సహాయ ఉపకరణాలు అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణుబాబు, పర్సనల్ ఆఫీసర్ సునీల్‌కుమార్, స్వరూప్, సౌందర్యరాజ్, సిబ్బంది వరప్రసాద్, నరేష్, ప్రవీన్, సతీష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:



మండలంలోని చాతకొండ పంచాయతీలో ఉన్న ముత్యాలమ్మ తల్లి, పెద్దమ్మతల్లి, పోతురాజు ఆలయం, బొడ్డురాయి విగ్రహ ప్రతిష్ట జరిగి ఐదేళ్లు పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమ పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. గ్రామానికి చెందిన ఆదికోటేశ్వరరావు ప్రత్యేకంగా విరాళాలు సేకరించి ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. 2017 అక్టోబర్ 7వ తేదీ నుంచి నేటి వరకు ఆలయంలో అఖండ దీపం వెలుగడం విశేషం. ఆలయ నిర్వహణ ఖర్చులు, అన్నప్రసాదాలు కూడా ఇప్పటి వరకు ఆదికోటేశ్వరరావు సొంతంగా భరిస్తూ అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో వేద పండితుల కొడమంచిలి రాధాకృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



చుంచుపల్లి, అక్టోబర్ 14 - ప్రభాతవార్త: మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో జాతీయ రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన రేమండ్స్ అండ్ లెనిన్ క్లబ్ బట్టలషాప్‌ను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, షాపు యాజమాన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాఠశాలల నిర్మాణ పనుల పరిశీలన

చుంచుపల్లి, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:



మండలంలో జరుగుతున్న పాఠశాలల నిర్మాణ పనులను జెడ్పీ సీఈవో విద్యాలత పరిశీలించారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్‌నగర్ పాఠశాల, పెనగడప పాటశాల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ పనులను శుక్రవారం ఆమె పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, పీఆర్ ఏఈ నాగేందర్, పంచాయతీ కార్యదర్శులు, ఎన్‌సీహెచ్ రఘుబాబు, హనుమంతు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ మహాసభలకు తరలిన సీపీఐ నాయకులు

జూలూరుపాడు, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:



సీపీఐ జాతీయ మహాసభలకు మండలం నుంచి సీపీఐ నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మండలం నుంచి మహాసభలకు పెద్ద ఎత్తున తరలారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్, సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు ర్యాలీని ప్రారంభించారు. ఈ నెల 14 నుంచి 18వ తేదీ వరకు విజయవాడలో ఈ జాతీయ మహాసభలు జరగనున్నాయి. దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వాన కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని, సామాన్య ప్రజలు అధిక ధరలు పెంచడం వల్ల బ్రతికే పరిస్థితి లేదని అన్నారు. ఎల్లంకి మధు, వెంకటేశ్వర్లు, ఎస్కే నాగుల్ మీరా, హలావత్ భద్రు, వలమల సామేలు, గుండెపిన్ని మధు, కిలారి ముత్యాలు, యాస రోశయ్య, గార్లపాటి వీరభద్రం, శివకృష్ణ, కోటే శ్రీను, కొండ వీరయ్య, భూక్యా భద్రు నాయక్, బానోత్ బాలు, భూక్యా శంకర్‌లు పాల్గొన్నారు.

## తిరుపతయ్య మరణం బాధాకరం

జూలూరుపాడు, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:



మండలంలోని పాపకొల్లు పంచాయతీ పుట్టకోట గ్రామానికి చెందిన గరిడేపల్లి తిరుపతయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. మృతదేహానికి ఏఐటీయూసీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు సిలివేరి నరసింహారావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్, మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. వారి వెంట సీతయ్య, పూరేటి సత్యనారాయణ, నరసింహారావు, షేక్ కరీముల్లా, కృష్ణ బలుగూరి ముత్తయ్య, గార్లపాటి వీరభద్రం, నాగుల్‌మీరా, దర్శనాల వెంకటి పాల్గొన్నారు.

## మైనార్టీ ఉపకార వేతనాల గడువు పెంచాలి

కొత్తగూడెం, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:



కేంద్ర మైనార్టీ మంత్రిత్వ శాఖ మైనార్టీ విద్యార్థులకు అందిస్తున్న ప్రీమెట్రిక్ ఉపకార వేతనాలకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవడానికి గడువుతేదీని ఈ నెల 15వ తేదీ నుంచి ఒక నెల వరకు పెంచాలని కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షుడు యాకూబ్‌పాషా జిల్లా మైనార్టీ అధికారి సంజీవరావును కోరారు. రాష్ట్రంలో దసరా సెలవల కారణంగా నేషనల్‌స్కాలర్‌షిప్ పోర్టల్ కూడా పనిచేయలేదని, దీని వల్ల ఎక్కువ మంది ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోలేకపోయారని, కాబట్టి గడువు తేదీని పొడిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ ఖాన్, జాకీర్ హుస్సేన్, షకీల్‌లు పాల్గొన్నారు.

## వీకేలో సహపంక్తి భోజనాలు

కొత్తగూడెం, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:



సహపంక్తి భోజనాలు సోదరభావాన్ని పెంచుతాయని కొత్తగూడెం ఏరియా పీవో శ్రీరాంరమేష్ అన్నారు. శుక్రవారం ఏరియాలోని వెంకటేష్‌ఖనిలో నవరాత్రి ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనాలను ప్రారంభించి ప్రత్యేక పూజలు చేశారు. సింగరేణి కార్మిక ప్రాంతాలు భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమని అన్నారు. దేవీ నవరాత్రులు ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనాల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఏజెంట్ రవీందర్, మేనేజర్ జర్పుల శంకర్, వెంటిలేషన్ ఆఫీసర్ అభిలాష్, డిప్యూటీ మేనేజర్ అరుణ్‌బాబు, టీబీజీకేఎస్ నాయకులు ఎండీ రజాక్, కాపు కృష్ణ, బాలేరు, మెరుగు విష్ణు, వల్లాల శంకర్‌లు పాల్గొన్నారు.




## ముమ్మరంగా పోడుభూముల సర్వే

చుంచుపల్లి, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:



మండలంలో ముమ్మరంగా పోడుభూముల సర్వే కొనసాగుతోంది. ఇందులో భాగంగా ధన్‌బాద్ పంచాయతీ పరిధిలోని 4 ఇంక్లైన్ ఏరియాలో ఉన్న పోడు భూములను సర్వే పనులను ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీవో గుంటి సత్యనారాయణలు పరిశీలించారు. 4 ఇంక్లైన్ సర్పంచ్ కాశీవిశ్వనాథ్, ఫారెస్టు బీట్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శులు ఉపేందర్, భాష, పోడుభూమి రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగులపై సింగరేణి సంస్థ సవతి తల్లి ప్రేమ చూపుతోంది

**- సమస్యలు పరిష్కరించకపోతే ఆమరణ దీక్ష చేస్తాం: టీవీపీఎస్**

కొత్తగూడెం, అక్టోబర్ 14 - ప్రభాతవార్త: తెలంగాణ వ్యాప్తంగా వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నట్లు చెప్తున్న సింగరేణి సంస్థ దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నట్లు చెప్తున్న సింగరేణి సంస్థ దివ్యాంగలు జీవితాల్లో మాత్రం అంధకారం నింపుతుందని, ఈ ప్రాంత దివ్యాంగులపై సింగరేణి సంస్థ సవతి తల్లి ప్రేమ విడనాడాలని శుక్రవారం హెడ్డాఫీస్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. టీవీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్ మాట్లాడుతూ... సింగరేణి ప్రాంతాల్లో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు సింగరేణి అధికారులకు విన్నవించినప్పటికీ సమస్యల పరిష్కారం చేయకపోవడం దీనికి నిదర్శనం అని, సింగరేణి సీఎస్ఆర్ నిధులలో దివ్యాంగుల అభివృద్ధికి ఖచ్చితంగా 5 శాతం నిధులు కేటాయించాలని అన్నారు. డిపెండెంట్ ఉద్యోగాల్లో దివ్యాంగులకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగాల్లో దివ్యాంగులకు సైతం అవకాశాలు కల్పించాలని, చిన్న చిన్న కాంట్రాక్టులు వారికి కేటాయించి వారిని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడి ప్రవీణ్, ఖాసీం, కళాబాబు, రమేష్, సునీత, జురుబాబు, ఫిర్యా, గోవిందు, గోపి, భాస్కర్, రామకృష్ణలు పాల్గొన్నారు.



# పుల్లయ్య మృతికి కొత్వాల సంతాపం



పాల్వంచ, అక్టోబర్ 14 - ప్రభాతవార్త: ఆటో యూనియన్ నాయకులు పుల్లయ్య మృతికి డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నివాళులర్పించారు. పాత పాల్వంచ నివాసి, ఆటో యూనియన్ నాయకులు సోములపల్లి పుల్లయ్య (56) శుక్రవారం ఆయన స్వగృహంలో మృతి చెందారు. ఆయన మృతదేహానికి కొత్వాల పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ో కొత్వాల సత్యనారాయణ, బొందిల రాంబాబు, ఏనుగుల శ్రీను, యాకూబ్, కరీం, మాధవ్, అప్పారావులు పాల్గొన్నారు.

# నర్సరీల మిరప నారుతో తీవ్రంగా నష్టపోయిన రైతులు





**పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న నర్సరీలు**

**అనుమతులు లేని నర్సరీలపై చర్యలు శూన్యం**

తిరుమలాయపాలెం, అక్టోబర్ 14, ప్రభాతవార్త ః

నర్సరీలో మిరప నారు కొని పంటలను సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయిన సంఘటన మండల పరిధిలోని మేడిదపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మేడిదపల్లి గ్రామానికి చెందిన వీరబోయిన వీరభద్రం మల్లేష్ అనే రైతులు కూసుమంచి మండలంలోని పద్మజ నర్సరీలో ఒక మిర్చి మొక్క ఖరీదు ఒక రూపాయి 80పైసలు పెట్టి సుమారు 40వేల మొక్కలను సుమారు రూ. 72వేలకు మిర్చి మొక్కలను కొనుగోలు చేసి మిర్చి పంటను సాగు చేయగా నర్సరీలో కొన్న నారు వల్ల మిర్చి తోట ఏపుగా ఎదగకుండా మొదటిలోనే బీడపీడలు వ్యాపించడం వలన పంటలను సాగుచేసిన రైతులు నర్సరీలో కొన్నారు. నకిలీదని తెలిసి నష్టపోయామని లబోదిబోమంటున్నారు. ఆరు గాలం శ్రమించి రూ. వేలు పెట్టుబడి ఆందోళన చెందుతున్నారు. తిరుమలాయపాలెం మండల పరిధిలో ఎన్నో నర్సరీలు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారు. కొంత మంది నిర్వాహకులు తక్కువ విస్తీర్ణానికి అనుమతులు తీసుకొని ఎక్కువ విస్తీర్ణంలో నర్సరీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. అనుమతి లేనినర్సరీలపై ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వం అధికారులకు పూరినత అనుమతులు ఇచ్చిన పట్టించుకోవట్లేదు. అనుమతులు లేని నర్సరీలలో రైతులకు రూ. లక్షల మొక్కలను విక్రయిసూనత రూ. లక్షల సొమ్ము చేసుకుంటున్నారు. నర్సరీ యాజమాన్యాలు విక్రయించిన మొక్కలకు ఏలాంటి బిల్లు గాని గ్యారెంటీ గాని రైతులకు హామీ ఇవ్వకుండా నకిలీ మొక్కలను రైతులకు అప్పగించి చేతులు దులుపుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ సంవత్సరం ఎక్కువ విస్తీర్ణంలో రైతులు మిర్చి పంటలను నర్సరీలో కొన్న మిర్చి నారుతో సాగు చేశారు. ముందు ముందు ఇలాంటి సంఘటనలు ఎనోనన జరగవచ్చని రైతులు అభిప్రాయ పడుతున్నారు. మండల పరిధిలో అనుమతులు లేని నర్సరీలపై వ్యవసాయ అధికారులు ఏలాంటి పర్యవేక్షణ లేకుండా వారిపై చర్యలు తీసుకోకపోవడం వలన పంటలు సాగు చేసినరైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మేడిపల్లిలో మిర్చి పంట సాగు చేసిన రైతుల పంటలను కాంగ్రెస్ నాయకులు పరిశీలించి నర్సరీలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తోటలను పరిశీలించిన వారిలో మండల కాంగ్రెస్ నాయకులు మండడి ఇజ్రాయిల్ ఉన్నం రాజశేఖర్, జాలకంటి సాగర్‌రెడ్డి, బాజా సత్యనారాయణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## రెండేళ్లుగా జీతం రావడం లేదు...

**- ఉల్వనూరు పీహెచ్‌సీ పారిశుధ్య కార్మికురాలి ఆవేదన**

**- కలెక్టర్, డీఎంహెచ్‌వోలకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు**

**- ఆస్పత్రి తన కుమార్తెలతో ఆందోళన**

పాల్వంచ రూరల్, అక్టోబర్ 14 – ప్రభాతవార్త:

ఎవరైనా సరే తాము చేసిన పనికి వేతనం ఇస్తే... మరింత ఉత్సాహంగా పనిచేయాలని అనుకుంటారు... కానీ రెండేళ్లుగా జీతం డబ్బులు రాకపోతే వారి పరిస్థితి ఏంటి... కుటుంబ పోషణ ఎలా ఉంటుంది... అసలు అధికారులైనా రెండేళ్ల నుంచి జీతం డబ్బులు ఇవ్వకుండా ఏం చేస్తున్నారు... రోజువారీ కూలికి వెళ్లినా ఉదయం వెళ్తే సాయంత్రం... లేక మరుసటి రోజు కూలి డబ్బులు ఇచ్చేస్తారు... కానీ తనకు నెలంతా కష్టపడినా డబ్బులు ఇవ్వడం లేదంటూ ఉల్వనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పారిశుధ్య కార్మికురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఉల్వనూరు పంచాయతీలోని ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రంలోని గత రెండేళ్లనుంచి పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న కట్ట లక్ష్మీ వేతనాలకు సంబంధించిన సమస్యలకు శుక్రవారం ప్రభుత్వ వైద్యశాలలో తనకున్న ఇద్దరు కుమార్తెలతో ధర్నాకు దిగింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వైద్యం ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలని ప్రగల్బాలు, ప్రకటనలు చేయడం దాంతో పాటు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలోని సిబ్బంది సైతం పూర్తిస్థాయిలో సమకూర్చామని వారికి వేతనాలు నెలవారీగా మంజూరు చేస్తున్నామని వైద్యశాలలో ఆయా పారిశుధ్య ఉద్యోగానికి ఖాళీగా ఉన్న పోస్టుల్ని భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడానికి పరిమితమయ్యారు తప్ప వైద్యశాలలోని పారిశుధ్య కార్మికురాలికి రెండేళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్న కట్ట లక్ష్మికి నేటి వరకు చిల్లిగవ్వ వేతనం రాకపోవడంతో ఆమె ఆక్రోశానికి గురై శుక్రవారం ఉల్వనూరు గ్రామంలోని పీహెచ్‌సీ ఎదుట ధర్నా చేసింది. ఈ సందర్భంగా వారు విలేఖరులతో మాట్లాడుతూ... గత జిల్లా కలెక్టర్ కార్యాలయానికి, డీఎంహెచ్‌వో కార్యాలయానికి, ఉన్నతాధికారుల కార్యాలయాలకు ప్రదక్షిణలు చేసినా రెండేళ్లుగా ఎవరూ పట్టించుకోవడం లేదు. స్థానిక వైద్యులు, సంబంధిత వైద్యాధికారులకు చెప్పినా స్పందించడం లేదు. నాటి నుంచి నేటి వరకు వైద్యశాల పారిశుధ్య విధులు నిర్వహించేవారు ఎవరూ లేనందున గదులలో, బెడ్‌లలో అపరిశుభ్రత అంతులేకుండా అలముకున్న పట్టించుకునే వారే కరువయ్యారని పరిశుభ్రతలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని చెత్త కుప్పలు నీడిల్స్, కాటన్, మాత్రలు, బెడ్లపై వేసిన దుస్తులు సైతం మలినంగా మారి మహమ్మారి రోగాలకు ఉల్వనూరు వైద్యశాల మార్గదర్శిందని, అయినా వైద్య సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. కార్యాలయాలకు సంబంధిత వైద్యాధికారుల వద్దకు తిరిగితిరిగి రెండేళ్ల పూర్తి కావస్తున్నప్పటికీ నేటి వరకు వేతనాలు రాకపోవడంతో కుటుంబ ఆర్థిక సంక్షోభంలో కురుకుపోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. తన ఇద్దరు కుమార్తెలను తానే పోషించుకోవాలని, కానీ జీతం డబ్బులు రాకపోవడంతో దుర్భర జీవనం గడుపుతున్నామన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, వైద్యాధికారులు స్పందించి తనకు వేతనాలు అందించి తన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకున్నారు.

**– మమ్మల్ని ఆదుకోండి : కట్టా లక్ష్మీ కుమార్తెలు**



మా అమ్మ కష్టపడి మమ్మల్ని సాకుతోంది. రెండేళ్ల నుంచి మా అమ్మకు జీతం రావడం లేదు. కుటుంబ భారమంతా మా అమ్మమీదనే ఉంది. మమ్మల్ని చదివించాలన్నా, మా ఆలనా పాలనా చూడాలన్నా మా అమ్మే చూడాలి. ఎన్నో ఏళ్లుగా మా అమ్మ ఇక్కడే పారిశుధ్య పనులు చేస్తోంది. కానీ గత రెండేళ్లుగా డబ్బులు రాకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నాం. ఇంట్లో పూటగడవటం కూడా కష్టమవుతోంది. కలెక్టర్, అధికారులు స్పందించి మాకు న్యాయం చేయండి. మా అమ్మకు వెంటనే డబ్బులు ఇప్పించండి.



## రామయ్యను దర్శించుకున్న బీజాపూర్ ఎమ్మెల్యే

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ ఎమ్మెల్యే విక్రమాండవి శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థాన అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం విక్రమ పాత్రికేయులతో మాట్లాడుతూ .. భద్రాచలం రామాలయం దేశంలోని పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటని, మంచి విశిష్ట కలిగిన దేవాలయం అని, ఈ పుణ్యక్షేత్రానికి దేశ నలుమూలల నుండి భక్తులు వస్తూంటారని, కానీ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం భద్రాచలం పట్టణం, ఆలయ అభివృద్ధి గురించి ఆలోచన చేయకపోవడం అన్యాయమని ఆయన అన్నారు. నేను ఒక శాసనసభ్యుడిగా మా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్ళి సాధ్యమైనంతవరకు ఒక్కడ అభివృద్ధికి కృషి చేసే విధంగా తోడ్పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజాపూర్ జిల్లా డీసీసీ అధ్యక్షులు లాలు, డీసీసీబీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్, భద్రాచల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలుసు సతీష్, సరెళ్ళ వెంకటేష్, రాముగౌడ్, కానుబుద్ది దేవా, చింతిరేలా సుధీర్, యాదారి ప్రదీప్, మగపు రాజు, శేషు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్‌దే అధికారం

**-ఛత్తీస్‌ఘడ్ బీజాపూర్ ఎమ్మెల్యే విక్రంసహామాడవి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

వచ్చే ఎన్నికల్లో కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకుంటుందని ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ ఎమ్మెల్యే విక్రంసాహోమాడవి, బీజాపూర్ డీసీసీ ప్రెసిడెంట్ లాల్‌రాథోడ్, జడ్పీచైర్మన్ సంకల్ప్‌కూడియాలు అన్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్‌కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే విక్రంసాహోమాడవి బృందం శుక్రవారం దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం లక్ష్మీనగరం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ బృందానికి దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సన్మానించారు. దుమ్ముగూడెం మండలంలోని కాంగ్రెస్ పార్టీ స్థితిగతులను వారు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు వారు ఉద్దేశించి మాట్లాడుతూ .. కేంద్రంలోని ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై దేశ ప్రజలు విసిగెత్తిపోయారని, రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం కైవసం చేసుకుంటుందని వారు అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని వారు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఛత్తీస్‌ఘడ్ బీజాపూర్ జడ్పీవైస్ చైర్మన్ కారం కమలేష్, దుమ్ముగూడెం మండల పార్టీ అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు, బైరెడ్డి సీతారామారావు, పిలక వెంకట మణారెడ్డి, ఎస్.అప్పలరెడ్డి, వేములు శ్రీనివాస్, తోటమళ్ళ సంగీతరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడి చంటిబాబు, తెల్లం హరికృష్ణ, లంకా శివకుమార్, కనుబుద్ది దేవా, లంకా సంపత్, డింగి సందీప్ పాల్గొన్నారు.



## ఆశ్రమ స్కూల్స్, హాస్టల్స్‌ను పరిశీలించిన డీడీ రమాదేవి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్14ః

మణుగూరు, కరకగూడెం, పినపాక మండలాల్లో ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి శుక్రవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె పినపాక మండలం ఎల్చిరెడ్డిపల్లిలోని ఆశ్రమ బాలికల హైస్కూల్, కరకగూడెం మండలంలో ఆశ్రమ హైస్కూల్‌ను పరిశీలించారు. అనంతరం మణుగూరు మండలంలోని ఆశ్రమ బాలికల హైస్కూల్, ఎస్టీ బాలుర హాస్టల్, పోస్ట్‌మెట్రిక్ బాలుర, బాలికల హాస్టల్స్ ను సందర్శించి పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందజే యాలని, మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. తొలుత ఆయా హాస్టల్స్, స్కూల్స్ నందు వంట గదులను సందర్శించి విద్యార్థులకు అందజేస్తున్న భోజనాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా హాస్టల్స్, స్కూల్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

మండలంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, ఎంపీపీఎస్ పోలవరం, పీఎస్ నకిరిపేట, యుపీఎస్ టేకులచెరువు పాఠశాలలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. సందర్శనలో భాగంగా ఎఫ్ఎల్ఎన్‌లను వివరించడం జరిగింది.



పోలవరం పాఠశాలలో ఎస్ఎల్ఎన్‌లను సరిగా ఇంప్లిమెంట్ లేనందున ఇద్దరు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వమని మండల విద్యాశాఖ అధికారి నమ్మయ్యను ఆదేశించారు. ఈ సందర్శనలో సెక్టోరల్ ఆఫీసర్ సైదులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆధునిక వైద్య సేవలో ప్రసాద్ సుపరిచితులు

**-నాలుగు దశాబ్దాలుగా వృత్తిలో ప్రజాభిమానం**
**-సొంత వైద్యశాల ఏర్పాటుతో నెరవేరిన కల**
**-తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సదుపాయాలు**
**-పువ్వాడ, కూనంనేని, మాజీ మంత్రి రఘురాం**

వైద్య విభాగం ఖమ్మం అక్టోబర్ 14 ప్రభాతవార్త:

విద్యార్థి దశ నుండి వైద్య వృత్తి మీద పట్టుదలతో మక్కువోని ధైర్యంతో వృత్తిలో రాణించాలనే ఉద్ధేశ్యంతో వైద్య రంగాన్ని ఎంచుకొని నాలుగు దశాబ్దాలుగా సొంతంగా వైద్యశాల ఏర్పాటు చేయాలనే కల సాకారమైందని వై.ప్రసాద్ (యరమనేని ప్రసాద్) జాతీయ సిపిఐ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి నెట్టం రఘురాం అన్నారు. ఖమ్మం నగరంలోని వైరారోడ్‌లోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఎదురుగా శుక్రవారం నూతనంగా స్థాపించిన వై. ప్రసాద్ హాస్పిటల్‌ను వారు సంయుక్తంగా కలిసి ప్రారంభించారు. తొలుత ఆసుపత్రిలోని వివిధ విభాగాలను హాజరైన అతిథులు వేరువేరుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక వైద్య సేవల్లో ప్రసాద్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో



సుపరిచితులని తెలియనివారంటూ ఉండరని పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సదుపాయాలు పేద, మధ్య తరగతి ప్రజలకు అందించాలనే లక్ష్యంతో స్వంతంగా హాస్పిటల్ భవనాన్ని నిర్మించి అందుబాటులోకి తీసుకు రావటం ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. జనరల్ సర్జన్‌గా ఈ ఆసుపత్రిలో అధునాతన వైద్య సేవలు అందించి స్వంత లాభం కొంత మానుకొని లాభాపేక్ష ఆర్జించకుండా ప్రజల హృదయాల్లో పేరు సంపాదించిన తరహాలోనే రాబోవు రోజుల్లో కూడా ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ యరమనేని ప్రసాదరావు, డాక్టర్ యరమనేని పద్మజ దంపతులు మాట్లాడుతూ నిత్యం 24 గంటలు అందుబాటులో ఉంటూ తన కుమారుడు డాక్టర్ యరమనేని వెంకట ప్రశాంత్, కోడలు డాక్టర్ నెట్టెం సింధూర వైద్య సేవల్లో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, సొంత కాళ్ళపై నిలబడి పేద ప్రజలకు సేవలందించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంఎస్ పూర్తి చేసి జనరల్ సర్జన్ ల్యాప్రో సర్జన్‌గా తన వంతు ప్రజలకు మంచి వైద్యాన్ని అందిస్తానని ప్రశాంత్ అన్నారు. చిన్న పిల్లల వైద్యురాలు సింధూర మాట్లాడుతూ.. ప్రజల ఆధరాభిమానాలు ఎల్లవేళలా ఉండాలని



ఎండి పిడియాట్రిక్ పూర్తి చేసి ప్రప్రథమంగా ఖమ్మం నగరంలో వైద్య వృత్తిలో అడుగుపెడుతున్నానని పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన వైద్యశాలలో ఐసియు, వెంటిలేటర్స్, ల్యాప్రోస్కోపిక్, హైరిస్క్ కేసులు, మాడ్యులర్ థియేటర్స్, న్యూరో, మెడికల్, ఐసియు, ఏఎంసి, ప్రత్యేక గదులు, నియోనాటల్, పిడియాట్రిక్ కేర్, క్యాజువాలిటీ, అంబులెన్స్, ల్యాబ్, ఎక్స్ రే, ఫార్మసీ సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జిల్లా సిపిఐ, సిపిఎం జల్లా కార్యదర్శులు పోటు ప్రసాద్, నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర సిపిఐ కమిటీ సభ్యులు భాగం హేమంతరావు, పార్లమెంట్ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు, ఐఎంఏ అధ్యక్షులు బాగం కిషన్‌రావు, ప్రముఖ వైద్యులు గోంగూర వెంకటేశ్వర్లు, యలమంచిలి రామకోటేశ్వరరావు, యలమంచిలి రవీంద్రనాథ్, న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్, డాక్టర్ పద్మావతి, డాక్టర్ హనుమా, డాక్టర్ రెహానాబేగం, నగర ప్రముఖులు కాటా బాబ్జి, తుంబూరు దయాకర్‌రెడ్డి, చిరుమామిళ్ళ రవికిరణ్, పిఆర్‌వో కిరణ్, డాక్టర్ రమాదేవి, కార్పొరేటర్ బిజి క్లైమెంట్, మద్ధినేని స్వర్ణకుమారి, ఏలూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.






## ఫుడ్ కోర్టును ప్రారంభించిన మేయర్

కార్పొరేషన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త:

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్‌లో నాగరాజు, చైతన్యలచే నూతనంగా ఏర్పాటు చేసిన చైతన్య ఫుడ్ కోర్టును నగర మేయర్ పునుకొల్లు నీరజ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరంలో పెద్ద పెద్ద మహానరాలలో ఉండే షోరూం కంపెనీలు నగరానికి వచ్చి చేరుతున్నాయన్నారు. ఫుడ్ కోర్టును ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఫుడ్ ఐటెమ్స్ బిర్యాని, డిగ్రీ కాఫి, టీ మొదలైనవి లభిస్తాయని ప్రొఫరైటర్ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి సతీమణి, 2వ డివిజన్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంస్మరణ సభలో నివాళి

కార్పొరేషన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:



గెల్లా అమర్‌నాధ్ సంస్మరణ సభ శుక్రవారం ఖమ్మం నగరంలోని గెల్లా ఫంక్షన్ హాల్‌లో వాసవి క్లబ్ సాయి గణేష్ నగర్ అధ్యక్షులు ఓంకార్, వాసవి క్లబ్ అధ్యక్షులు పుండరి ప్రసాద్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు కడవెండి శ్రీనివాస్ అమర్‌నాద్ సేవలను కొనియాడారు. గత 28 ఏండ్లుగా వాసవి క్లబ్‌లో అనేక పదవులు నిర్వహించారని, అంచలంచెలుగా ఎదుగుతూ అన్ని పదవులు చేపట్టి సేవ కార్యక్రమాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర అర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణమమూర్తి, నాళ్ళ వెంకటేశ్వర్లు, కొంకిమమల్ల చంద్రేశఖర్, చోడవరపు పుండరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**-సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా**

ఖమ్మం రూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:



ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి రెవెన్యూ పరిధిలో సుమారు 30 ఎకరాల ప్రభ్వు భూమి ఉన్నదని, ఈ 30 ఎకరాల ప్రభుత్వ భూమిలో పోలేపల్లి పరిధిలో ఉన్న పోలేపల్లి, రాజీవ్ స్వగృహ ప్రాంతాలలో పేద లకు ప్రభుత్వ భూముల్లో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రాజీవ్ స్వగృహలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన జనరల్ బాడీలో ఆయన ముఖ్య అతిధిగా పాలొని మాట్లాడుతూ 18 ఏండ్లుగా రాజీవ్ స్వగృహలో పేదలు నివసం ఉంటుంటే రోడ్లు, మంచినీరు లాంటి సౌకర్యాలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సుమారు 1000 కుటుంబాలు ఉన్న ఏరియాకు రేషన్ షాపులు కూడా లేకుండా ఉండటం దుర్మార్గమన్నారు. విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేట్ శక్తులకు అప్పజెప్పడం కోసం ప్రభుత్వ అధికారులు చేస్తున్న ప్రయత్నాన్ని విరమించుకొని పేదలకు ఇండ్ల స్థలాలను కేటాయి ంచాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే రాజీవ్ స్వగృహలకు రోడ్లు, మిషన్ భగీరథ మంచినీటి పైపులు, రేషన్ షాపును కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఝాన్సీ, చందు, రామారావు, శారద, జాస్మిన్, పుల్లారావు, యాకోబు, నరేష్ పాల్గొన్నారు.

## ఆహారభద్రత్రా చట్టంపై మహిళలు అవగాహన

ఖమ్మం అక్టోబర్ 14 ప్రభాతవార్త:



జాతీయ ఆహారభద్రతా చట్టం 2013, ప్రపంచ ఆహార దినోత్సవం 2022 అక్టోబర్ 16 సందర్భంగా అడిషనల్ కలెక్టర్ యన్. మధుసూదన్ ఆధ్వర్యంలో ఖమ్మంలోని టిటిడిసిలో అధికారులకు, స్వయం సహాయక సంఘ మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయ డం జరిగింది. ఈ సదస్సులో మొదట విద్యా చందన మాట్లాడుతూ.. ప్రపంచ ఆరోగ్య దినో త్సవం సందర్భంగా జాతీయ ఆహార భద్రత్రా చట్ట ం 2013 గురించి వివరించారు. పౌష్టికాహారం అందించుటకు వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలను వివరించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ మాట్లాడుతూ.. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఇల్లంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. అందరూ ఆడపిల్లల చదువుకునేటట్లు ప్రోత్సహించాలన్నారు. అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ.. జాతీయ ఆహార భదత్ర చట్టం 2013 గురించి వివరించారు.

## ఆర్థికంగా బలోపేతం కావాలి

**-అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి**

ఖమ్మం అక్టోబర్ 14 ప్రభాతవార్త:

ప్రభుత్వం మహిళా సాధికారతకు అందిస్తున్న చేయూతను మహిళా స్వయం సహాయక బృందాలు అందిపుచ్చుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి అన్నారు. శుక్రవారం యూనియన బ్యాంక్ ఆఫ్ ఇండియా బల్లేపల్లి శాఖ ద్వారా నారీశక్తి పథకం క్రింద మంజూరు అయిన (శారిరోలింగ్) యూనిట్లను అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి వారి ఆర్థికాభివృద్ధికి చేయూతనిస్తూ అన్ని రంగాలలో ప్రోత్సహాన్ని అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సంఘం సభ్యులు సద్వినియోగపర్చుకోవాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా స్త్రీ నిధి ద్వారా మంజూరు అయిన ఇస్తరాకుల మిషన్, ఫ్యాన్సీ షాపు యూనిట్లను ఆమె పరిశీలించారు. అనంతరం పిఎం స్వానిది స్ట్రీట్ వెండర్ 2వ



విడత రూ. 20వేల చొప్పున ఐదుగురు లబ్ధిదారులకు రూ. 1 లక్షకు గాను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బల్లేపల్లి శాఖ ద్వారా మంజూరు అయిన పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ రిసోర్స్ పర్సన్‌కు, స్వయ సహాయక సంఘం సభ్యులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బల్లేపల్లి శాఖ వారు ఆన్‌లైన్ విధానం అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బల్లేపల్లి శాఖ మేనేజర్ సందీప్, మెప్మా సిబ్బంది యస్. సుజాత, డియంసిజి సుజాత, టియంసిబి రోజ, కమ్యూనిటీ ఆర్గనైజర్, రిసోర్స్ పర్సన్‌లు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

ఖమ్మం అక్టోబర్ 14 ప్రభాతవార్త:

టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో



భాగంగా కూసుమంచి, ఖమ్మం రూరల్, ఖమ్మం, వైరా మండలాలను సందర్శిస్తారు. ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శిచడంతో పాటు వివిధ ప్రమాదాల్లో గాయపడిన వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగిఆ తెలుసుకొని ఓదారుస్తారని వెల్లడించారు. అదే విధంగా పలు శుభకార్యక్రమాలకు హాజరవుతారని తెలిపారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని దయాకర్‌రెడ్డి కోరారు.




## ఘనంగా జన్నే ఈద్ మీలాద్-ఉన్ నబి వేడుకలు

*మణుగూరు రూరల్,అక్టోబర్ 14 ప్రభాతవార్త:*



మణుగూరు మండల పరిధిలోని శేషగిరినగర్‌లో గల జామా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జన్నే ఈద్ మీలాద్-ఉన్ నబి వేడుకలు ముస్లింలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర ్భంగా జుమా నమాజ్ ముగిసిన వెంటనే ముస్లిం సోదరులు సురక్షాబస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సాయంత్ర సమయంలో మహ్మద్ ప్రవక్తను స్మరించుకుంటూ మసీదులో ఖురాన్ పఠనం,ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కమిటీ సభ్యులు ఇస్మాయిల్,మొయినుద్ధీన్,ఖాసీం,జావీద్,సిరాజ్,ముస్తాఫా,నూరుద్ధీన్,జన్ను తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలకు ప్రొజెక్టర్,సౌండ్‌సిస్టమ్,ప్రింటర్ వితరణ

*అశ్వాపురం,అక్టోబర్14,ప్రభాతవార్త.*



అశ్వాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ సత్యప్రకాష్ అభ్యర్ధన మేరకు శుక్రవారం గౌతమీస్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు కళాశాలకు 25వేల రూపాయల విలువైన ప్రొజెక్టర్,సౌండ్‌సిస్టమ్ మరియు ప్రింటర్ అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్స్‌పాల్ సత్యప్రకాష్ మాట్లాడుతూ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న తల్లిదండ్రులులేని విద్యార్ధులకు గత నెలలో 95వేల రూపాయలు అందజేశారని,అడిగిన వెంటనే మళ్ళీ కళాశాలకు ప్రొజెక్టర్,సౌండ్‌సిస్టమ్ మరియు ప్రింటర్ అందజేసిన గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులకు కృతజ ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్‌సభ్యులు కె సోమయ్య,అంగోత్ రాము,పి శ్రీకాంత్,కళాశాల సిబ్బంది,విద్యార్ధులు పాల్గొన్నారు.

## మునుగోడు ప్రచారంలో పాల్గొన్న భాజాపా రాష్ట్రనాయకులు ముస్కు

*అశ్వాపురం,అక్టోబర్14,ప్రభాతవార్త.*



మునుగోడు ఉప ఎన్నికలో బారతీయ జనతా పార్టీ అభ్యర్ది కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని మొండికుంటకు చెందిన పార్టీ రాష్ట్రనాయకులు (అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ మెంబర్)ఐకార్ సభ్యులు ముస్కు శ్రీనివాసరెడ్డి శుక్రవారం చౌటుప్పల మండలంలోని మందోళ్ళగూడెం,సింగరాయగూడెం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో బూతు అధ్యక్షులు లింగస్వామి రాఘవేంద్రరావు,పరకాల జగదీష్‌రెడ్డి, పగిళ్ళ మల్లారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సురకంటి మోహన్‌రెడ్డి,నెట్టు జానయ్య, కాటం నరేష్,సప్పిడి నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులే సమాజానికి మార్గదర్శకులు

**-హోంశాఖ మంత్రి వర్యులు మహబూబ్ ఆలీ**

**-సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డుకు ఎంపికైన ఎక్స్‌లెంట్ అధినేత యూసప్ షరీఫ్‌కు ప్రశంసల జల్లు**

*మణుగూరు రూరల్,అక్టోబర్ 14 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఎక్స్‌లెంట్ విద్యాసంస్థల చైర్మన్ ఎండి.యూసప్ షరీఫ్ ఈ నెల 5వ తేదీన అంతరా ్జతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైద్రాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఎస్ఆర్ఎఫ్ పౌండేషన్ వారి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కార్ అవార్డును హోంమంత్రి వర్యులు మహబూబ్ ఆలీ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు తమ సర్వస్వాన్ని ధారపోస్తూ చిన్నారుల భవిష్యత్‌లో తమ జీవితాన్ని చూసుకుంటున్నారని అలాంటి ఉపాధ్యాయులు నిత్యం విద్యార్ధులుగా ఉంటూ అనునిత్యం ప్రేరణగా నిలవాలన్నారు.ఉపాధ్యాయులే సమాజానికి మార్గదృకులని,విద్యార్ధులకు విజ్ఞానాన్ని అందించే ఉపాధ్యాయుల రుణం ఎన్ని అవార్డులు,సత్కారాలు చేసినా తీర్చలేనిదని హోంమంత్రి ఆలీ పేర్కొన్నారు. అవార్డు ప్రధానోత్సవంలో ఎమ్మెల్సీ వేణుగోపాలచారి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శేఖర్‌రావులు పాల్గొన్నారు. మణుగూరు ఏజెన్సీ ప్రాంతంలో ఇంగ్లీష్ మీడియం స్కూల్ స్థాపించి అంచెలంచెలుగా పలు బ్రాంచ్‌లను నెలకొల్పి గత 25 సంవత్సరాలుగా ఎందరో విద్యార్ధులను డాక్టర్లుగాను,లాయర్లు,ఇంజనీర్స్‌గా తీర్చిదిద్దుతున్నారు ఎక్స్‌లెంట్ సంస్థల యాజమాన్యం "యూసప్ షరీఫ్" అంతేకాకుండా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా)లో చురుకుగా పాల్గొంటూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తన ప్రతిభ చాటుతున్నారు. సరే ్వపల్లి రాధాకృష్ణన్ అవార్డు రావటం పట్ల తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగాకాంతారావు,ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం, పట్టణప్రముఖులు. స్వచ్ఛంధ సేవా సంఘాలు ప్రశంసల జల్లుకురిపిస్తున్నారు.

## దేవాలయాలు చైర్మన్‌గా పవన్

**- శాలువలతో సన్మానించిన పార్టీ నాయకులు**

*చంద్రుగొండ, అక్టోబర్ 14- ప్రభాతవార్త:*







చంద్రుగొండ పంచాయతీలోని హిందూ దేవాలయాలపై చైర్మన్‌గా చీరెల్ల పవన్ కుమార్‌ను ఎన్నుకున్నారు. శుక్రవారం చంద్రుగొండలోని ఆలయంపై కమిటీ చైర్మన్‌గా స్థానిక పురోహితులు విప్పర్ల వెంకటకృష్ణమూర్తి ఆధ్వర్యంలో లంకలవాగు ముత్యాలమ్మ తల్లి సన్నిధిన చంద్రుగొండ గ్రామానికి చెందిన చీదెళ్ల కాంతారావు మనుమడు ఆర్యవైశ్య యువజన నాయకుడు, మాజీ ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు చీదెళ్ల పవన్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత రెండు నెలల క్రితం చంద్రుగొండలో వారం రోజులుగా రంగరంగ వైభవంగా పలు దేవాలయాలు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించడంతో తాత్కాలికంగా ఆలయ చైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించిన పవన్‌కుమార్ వారం రోజులు జరిగిన పూజా కార్యక్రమంలో సమర్ధవంతంగా, విజయవంతం చేసినందుకు ఆయనను నియమించుకోవాలని గ్రామస్తులు సమక్షంలో ఏకగ్రీవంగా దేవాలయాలు చైర్మన్‌గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆలయ చైర్మన్ పవన్‌కుమార్ మాట్లాడుతూ... తనపై గ్రామ దేవాలయాలన్నీ బాధ్యత ఇచ్చినందుకు గాను ముందుగా గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలోని ఏ దేవాలయాల్లోనైనా పూజా కార్యక్రమాలు జరిగేందుకు భక్తులకు అందుబాటులో ఉంటానని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. మరి ముఖ్యంగా ఈ బాధ్యతలు అందించడంలో పూర్తిస్థాయిలో సహకరించిన గ్రామ పురోహితులకు, కమిటీ సభ్యులకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని అన్నారు. కమిటీ సభ్యులుగా కీసర కిరణ్‌రెడ్డి, పెద్దిని వేణు, కడియాల నాగేశ్వరరావు, బొంగ శ్రీను, అంతటి సత్యనారాయణ, మక్కా రమేష్, రామాచారీ, మధు, సంక శంకర్‌లు పాల్గొన్నారు.

**-శాలువాలతో సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు**

శుక్రవారం చంద్రుగొండ గ్రామంలో ఆలయాల కమిటీ చైర్మన్‌గా చీదర్ల పవన్‌కుమార్ బాధ్యతలు చేపట్టడంతో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ధారాబాబు ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. స్వీట్లు పంచారు. శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు ఆర్యవైశ్య నాయకులు సుగ్గుల బాబు, పలువురు శాలువాలతో సన్మానించిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సూర వెంకటేశ్వర్లు, సత్తి నాగేశ్వరరావు, వంకాయలపాటి బాబురావులు పాల్గొన్నారు.

## లింగ స్నేహపూర్వక పంచాయతీగా తీర్చిదిద్దేందుకు సహకరించాలి

*అశ్వాపురం,అక్టోబర్14,ప్రభాతవార్త.*

అశ్వాపురం మేజర్ గ్రామపంచాయితీని(జెండర్ ఫ్రెండ్లీ)లింగ స్నేహపూర్వక పంచాయితీగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఎంపీపీ ముత్తినేని సుజాత,సర్పంచ్ బానోత్ శారద కోరారు.శుక్రవారం పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ బానోత్ శారద అధ్యక్షతన జరిగిన యూనిసెఫ్ ప్రాజెక్టులో భాగంగా నిర్వహించిన ద్వితీయ మహిళా గ్రామసభలో వారు మాట్లాడుతూ మహిళా సాధికారత సాధించేందుకు అభివృద్ది కార్యక్రమాలలో,వేతనాలలో పురుషులతో సమాన వాటా ఇచ్చి,పంచాయితీని జెండర్‌ఫ్రెండ్లీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా పారిశుధ్యం,వీధి దీపాల నిర్వహణ,అభివృద్ది కార్యక్రమాల నిర్వహణ, హరితహారం, విద్య,ఆరోగ్యం,సంక్షేమ కార్యమ్రాలపై మాట్లాడారు. పురుషులతో సమానంగా స్త్రీలకు సమాన అవకాశాలు కల్పిస్తూ, మహిళాసభలు నిర్వహిస్తూ,మహిళలు అధికసంఖ్యలో హాజరయ్యేందుకు ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చందూలాల్,ఎ ంపీటీసీ తుళ్ళూరి గంగాభవాని,వార్డుసభ్యురాలు రాధిక,ఇర్మా పరిశీలకులు సంపత్, ఈశ్వర్,ఎంపీడీఓ వరప్రసాద్,ఎంపీఓ శ్రీనివాస్,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి,పంచాయితీ కార్యదర్శి కృష్ణచైతన్య,ఐకేపీ సీసీ రాధారెడ్డి, ఏఎన్ఎంలు,అంగన్‌వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు,ఎస్‌హెచ్‌జి గ్రూపుసభ్యులు,గ్రామస్తులు,మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన డీడీ రమాదేవీ

*పినపాక, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లిలో గల ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను డిప్యూటీ డైరెక్టర్ రమాదేవీ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్ధినిలను కలిసి మాట్లాడారు. విద్యార్ధుల, సిబ్బంది హాజరు పట్టికను, రికార్డులను పరిశీలించారు. ప్రకటించిన మెనూ ప్రకారం విద్యార్ధులకు భోజన సదుపాయాలు కలిపించాలని వార్డెన్ ప్రమీలను, సిబ్బందిని ఆదేశించారు. అనంతరం విద్యార్ధినిలతో కలిసి భోజనం చేశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# న్యాయం చేయాలంటూ వృద్ధ దంపతుల జిల్లా అధికారులకు వేడుకోలు

## -జిల్లా కలెక్టర్, ఎస్పీ,ఎస్సీ, ఎస్టీ, హ్యూమన్ రైట్స్ కమీషన్స్‌కు ఫిర్యాదు

ఇల్లందురూరల్,ప్రభాతవార్త: మా ఇంటిని స్థానిక ప్రజాప్రతినిధులైన వైఎస ఎంపీపీ ప్రమోద్,సర్పంచ్ పాయం స్వాతి,నిమ్మల రాములు మరి కొందరు కలిసి విజయ అనే మహిళికు ఇవ్వాలంటు బెదరిస్తున్నారని వృద్ధ దంపతులు చీమల నర్సి ంహారావు,అనంతమ్మలు ఆరోపించారు.ఈ మేరకు శుక్రవారం వారు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారి బాధను వెలిబుచ్చారు.మా కష్టార్జితంతో బాలాజీనగర్ పంచాయతీ, సంజయ్‌నగర్‌లో ఇంటి నంబర్ 20-135గల ఇంటిని కట్టుకున్నమన్నారు.వ్యవసాయ రీత్య మేము పూబెల్లి గ్రామంలో ఉన్న మూడు ఎకరాల భూమిన సాగు చేసకుంటు జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు.అయితే మా చిన్న కుమారుడైన సురేందర్ తన మొదటి భార్య వెంకటలక్ష్మి ఉండగ పూబెల్లి గ్రామానికి చెందిన చుంచు విజయతో సహజీవనం చేస్తున్నడన్నారు.ఈ విషయం తెలుసుకున్న భార్య వెంకటలక్ష్మి పెద్ద సమక్షంలో పంచాయతీ పెట్టించి విడాకులు తీసుకోని వెళ్ళిందన్నారు.ఈ క్రమంలో అమెకు తాము రూ.2లక్షలు చెల్లించాల్సి వచ్చిందన్నారు. అ మొత్తం కూడా తామే చెల్లించామన్నారు. అయితే ఇటీవల ఏడాది అగష్టు నెలలో నా చిన్న



కుమారుడైన సురేందర్ గుండెపోటుతో మృతి చెందాడన్నారు.అయన కర్మఖాండలను నిర్వహించేందుకుగాను రూ.2లక్షలు కర్చు అయిందన్నారు.కర్మఖాండలు ముగిసిన తరువాత విజయ మా ఇంటిని వదలి వెళ్ళిపోయిందన్నారు. అయితే మాకు ఇప్పటికే రూ 4లక్షల అప్పుయిం దన్నారు. నాకు సైతం ఇటీవలే గుండెపోటు వచి ్చందన్నారు.నా గుండెలో ఉన్న వాల్స్ బ్లాక్ అయ్యాయని వీటిన సరి చేసేందకుఉ అపరేషన్ చేయించుకోవాలని వైద్యులు సూచించారన్నారు. ఈ అపరేషన్ చేయించుకునేందుక డబ్బులు లేకపోవటంతో ఇంటిని అమ్మి వైద్యం చేయించుకోవాలని నిర్ణయించుకునమన్నారు. ఇందకు మా పెద్ద కుమారుడు సైతం అంగీకరిం చారన్నారు.ఇంతలోనే విజయ ఈ ఇంటిని తన పేరు మీద రాసి ఇవ్వాలని గోడవ చేయటంతో పాటు స్థానికంగ ఉన్న అధికారపార్టీకి చెందిన వైస్ ఎంపీపీ ప్రమోద్,స్థానిక సర్పంచ్ స్వాతి, నిమ్మల రాములు మరో కొందరి సహకారంతో తప్పడు కేసులు పెట్టించి బెదిరస్తున్నరన్నారు.ఈ క్రమంలో తాము న్యాయస్థానాన్ని అశ్రయించి కొందరికి లీగల్ నోటీసుల సైతం ఇప్పించా మాన్నారు.ఈ క్రమంలో కొద్ది రోజులు ఏం మాట్లాడకుండ ఉన్న వీరు మళ్లీ తమను పోలీసుస్టేషన్‌కు రావాలని రకరకాల ఫోన్ నంబర్లతో బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. వృధ్ధలమైన తమను ఇలా బెదిరించి మా ఇంటిని స్వాధీనం చేసకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు వాపోయ్యారు.ఈ విషయమై తాము జిల్లా కలెక్టర్,జిల్లా ఎప్పీలో పాటు ఎస్సీ,ఎస్టీ కమీషన్,మానవ హక్కుల కమీషక్‌కు ఫిర్యాదు చేయనన్నట్లు తెలిపారు.వృధ్ధులమైన మేము ఇద్దరం ఆనారోగ్యంతో బాధపడుతునమన్నారు. నేను గుండెపోటుతో బాధపడుతుంతే నా భార్యకు పక్షవాతం వచ్చిందన్నారు.మాకు ఏలాగైన న్యాయం చేసి మా ఇంటిని మాకు దకేలా చూడాలని పోలీసులను,జిలా ్ల అధికారులను వేడకుంటున్నారు.

# ఆదివాసీలను అడవుల నుండి గెంటివేస్తే ఊరుకోం..

## - కేంద్రం చేసిన సవరణలను తక్షణమే రద్దుచేయాలి- గుండాల పుర వీధుల్లో భారీ ర్యాలీ

*గుండాల, అక్టోబరు 14 ప్రభాతవార్త :* ఆదివాసీ జీవితాలను విధ్వంసానికి గురిచేసి అటవీ సంపదను కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అటవీ సంరక్షణ చట్టంలోని నిబంధనలు సవరించడం సరైంది కాదని ఆదివాసీలను అడవుల నుండి గెంటివేస్తే ఊరుకునేది లేదని ఏఐకెఎంఎస్ జాతీయ అధ్యక్షులు వెంకట్రామయ్య అన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదార్లగుండా శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదివాసీ రైతులు సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ పార్టీ జెండాలను చేతబట్టి కేంద్రం అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలపై గర్జించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ బ్రిటీష్ వాడు నాడు సామ్రాజ్యవాద ప్రయోజనాల కోసం అడవిని ఒక ప్రధాన వనరుగా ఎంచుకొని అటవీ చట్టాలను తెచ్చి ఆదివాసీలపై దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం అధికార మార్పిడితో కాంగ్రెస్, ప్రస్తుత బిజేపీ ప్రభుత్వాలు రాజ్యాంగ పరంగా ఆదివాసీలపై



కల్పించబడిన హక్కులను, చట్టాలను నిత్యం భంగం కలిగించేలా చర్యలు చేపట్టడం సరైంది కాదన్నారు. దేశంలో నక్సల్‌బరీ, శ్రీకాకుళం, గోదావరిలోయ పోరాటాల ఫలితంగా 1-70 ల్యాండ్ రెగ్యులేటింగ్ యాక్ట్‌ను నీరుగార్చి ఆదివాసీల భూములను, అటవీ సంపదను కార్పోరేట్ సంస్థలకు అప్పచెప్పడానికి పూనుకున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రస్తుత బిజేపీ ప్రభుత్వం మరింత దూకుడుగా వ్యవహరిస్తూ ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించబడిన హక్కులను రద్దు చేయడానికి పూనుకుందని అన్నారు. దీనిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం గత జూన్ నెలలో కేంద్ర అటవీ సంరక్షణ చట్టంలోని నిబంధనలను సవరించిందని చెప్పారు. దీంతో అటవీ ప్రాంతాలను, అటవీ సంపదను కార్పోరేట్ కంపెనీలకు అప్పగించడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా ఆదివాసీలకు పోడు భూములపై కల్పించాల్సిన హక్కులు రద్దు అవుతాయన్నారు. అటవీ సంరక్షణ చట్టం నింధనలను సవరించడంతో అడవులు, కొండలు, గుట్టలు ధ్వంసం అవుతాయని పర్యావరణం దెబ్బతినే ప్రమాదం పొంచి వుందన్నారు. దీంతో నదుల ప్రవాహం ఆగిపోయి వొట్టిపోతాయని ప్రజలకు త్రాగునీరు, సాగు నీరులేక అనేక ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఆదివీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు సవరణలను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ఎంపిపి ముక్తి సత్యం అధ్యక్షత వహించారు. ఈ బహిరంగ సభలో గాదె ఝాన్సి, ఆవునూరి మధు, వసంత, అరుణోదయ నాగన్న, కోరం సీతారాములు, మిడియం బాబురావు, ప్రసాద్, అచ్యుత రామారావులు ప్రసంగించారు. అరుణోదయ కళాకారుల ఆట-పాట ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎన్‌డి నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోమరం భీమ్ వర్ధంతి వేడుకలు

ఇల్లందురూరల్,ప్రభాతవార్త: మండలంలోని కరెంటాఫీసు సెంటర్‌లో ఉన్న కోమరం భీమ్ విజ్ఞన కేంద్రంలో కొమరం భీమ్ వర్థంతి వేడుకలను శుక్రవారం ఘనంగ నిర వ్రహించారు. బిఎస్‌పీ నియోజకవర్గ అధ్యక్షుడు బాదావత్ ప్రతాప్ మాట్లాడుతూ,నైజాం నిరంకుశ వైఖరికి వ్యతిరేఖంగ పోరాటం చేసి జల్,జంగిల్ జమీన్ అనే నినాదంతో ప్రజలందరిని ఏకం చేసి నైజాంకు వ్యతిరేకంగ పోరాటం చేసిన మహ వీరుడు కోమరం భీమ్ అన్నారు.అయన ఆశయాల సాధన కోసం నేటియువతంర పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కోమరం భీమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పూనెం కోటయ్య,గౌరవ అధ్యక్షుడు



ధనసరి రామ్మూర్తి,వెంకటరత్నం,ఈసం సీతారా ములు, వాసం రాములమ్మ,గుండం

## ఐరన్, హార్డ్‌వేర్‌ను ప్రారంభించిన జెడ్పీ చైర్మన్

టేకులపల్లి, ప్రభాతవార్త : టేకులపల్లిలో సాయి రామ్ ట్రేడర్స్ వారి ఐరన్ అండ్ హార్డ్ వేర్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, మాజీ సర్పంచి ఇస్లావత్ రెడ్యానాయక్, నాయకులు అజ్మీర శివ, బోడ మంగీలాల్, గడ్డం మధురెడ్డి, రావూరి సతీష్‌లు పాల్గొన్నారు.







## జేకే ఓసీలో ఆలయంలో ఛండీయాగం



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియా జేకే ఓసీలో దుర్గాదేవి నవరాత్రులలో భాగంగా శుక్రవారం ఛండీయాగ మహోత్సవ పూజలను ఘనంగా నిర్వహించారు. పూజల అనంతరం ప్రసాద వితరణ (సహపంకి భోజనాలు) నిర్వహించారు. ఏరియా జీఎం ఎం.షాలేమురాజు పాల్గొని సహపంక్తి భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాసు, ఏజెంట్ బొల్లం వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు ఇంజనీర్ ఎం.చిన్నయ్య, మేనేజర్ పి.పూర్ణచందర్, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి జి.శ్రీహరి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేదర్, పిట్ కార్యదర్శి సంజీవరావు, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్మికులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జేకే ఓసీలో 53వ వార్షిక భద్రత పక్షోత్సవాలు



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేని ఇల్లెందు ఏరియాలోని జేకే ఓసీలో 53వ వార్షిక భద్రత పక్షోత్సవాలను శుక్రవారం ఏజెంట్ బొల్లం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈనెల 14 నుంచి 28 వరకు నిర్వహించే వార్షిక భద్రత పక్షోత్సవాలను అందరూ విజయవంతం చేయాలన్నారు. పని స్థలంలో ఏకాగ్రతతో పని చేయాలని, అందరూ సేఫ్టీ పనిముట్లు ధరించాలని, రక్షణపై అందరికీ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఇంజనీర్ ఎం.చిన్నయ్య, మేనేజర్ పి.పూర్ణచందర్, సీనియర్ పర్సనల్ అధికారి జి.శ్రీహరి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు సుదర్శనం రంగనాథ్, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలి : దిండిగల



*గుండాల, అక్టోబరు 14 ప్రభాతవార్త :* మండల కేంద్రంలో గ్రంథాలయ బవన నిర్మాణానికి స్థలం కెటాయించాలని తసీల్‌దార్‌కు వినతి పత్రాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మేన్ దిండిగల రాజేందర్ శుక్రవారం అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రంథాలయానికి స్థలం కెటాయిస్తే త్వరలోనే భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని అన్నారు. అనంతరన పాతయస్‌టి భవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముక్తి సత్యం, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మంజువాణి, నవీన్, నాగరాజు పాల్గొన్నారు.

# తెగుళ్ల బారిన పడ్డ వరిపొలాలు

**-అధిక వర్షాలతో వరి పైరుకు తెగుళ్లు**

*కారేపల్లి, ప్రబాతవార్త, అక్టోబర్ 14*

ఈ వ్యవసాయ సీజన్‌లో అత్యధికంగా వర్షపాతం నమోదు కావటంతో నాట్లు ఆలస్యంగా వేసిన ప్రాంతాలలో వరి పంట తెగుళ్ల బారిన పడ్డాయి. ఎరుపు రంగుగా మారటంతోపాటు గొట్టం రోగం, రసం పీల్చే పరుగుతో వరిపైరుకు తీవ్ర నష్టం కలుగుతుంది. ఇప్పటికే రైతులు వరి పొలాలకు పెట్టుబడుల రూపంలో వేలాది రూపాయలు వ్యయం చేసారు. దీనికి తోడుగా వరిపైరుకు తీవ్రమైన తెగుళ్లు రావటంతో ఆశించినంతగా దిగుబడులు వచ్చే అవకాశాలు లేవని రైతులు వాపోతున్నారు. దీనికి



సంబందించి వ్యవసాయ శాఖాధికారి ఉమామహేశ్వరరెడ్డిని వివరణ అడగ్గా ప్రస్తుత పరిస్తితుల్లో వరిపంట సింగరేణి మండలంలో పలు ప్రాంతాలలో చిరుపొట్టదశ నుండి ఈనిక దశలో ఉందన్నారు. రైతులు రసాయనిక ఎరువులు, యూరియా ఎకరానికి 30 కేజీలు, పొటాష్ 15కేజీల చొప్పున చివరిసారిగా అందించాల్సి ఉంటుందన్నారు. అనేక మంది రైతులు ఈ వ్యవసాయ సీజన్‌లో ఎక్కువ శాతం సన్నరకాలను సాగుచేసారని తెలిపారు. చిరుపొట్ట దశలో గింజలు తాలుపోకుండా ఉండడానికి క్రోకోఫోనోపాస్ ఎకరానికి 300 మీలీ. ఎకరానికి ట్రోపిపొంజెల్ 100 మీలి చొప్పున పది రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. ఈ విధంగా చేస్తే వరిపైరు ఈనెదశలో తాలుపోకుండా ఉంటుందన్నారు. ఇది ప్రతి రైతు తప్పనిసరిగా పాటించాలని లేకపోతే దిగుబడులు తగ్గిపోతాయన్నారు. పై మందుల వల్ల మానిపండు తెగులు కూడా నిర్మూలించ వచ్చున్నారు.

# గాడితప్పుతున్న విద్యావ్యవస్థ



**-అదనపు బాధ్యతలతో సతమతం**

**-మెరుగైన విద్యను అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది**

**-సమయపాలన పాటించని ఉపాధ్యాయులు**

*ములకలపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త :*

ప్రతి నిత్యం పాఠశాలల్లో పర్యవేక్షణ బాధ్యతలు చూడాల్సిన నిర్వహణా బాధ్యత ఎంఈవోలది...ప్రతి మండలంలో ఎంఈవో విధుల్లో నిత్యం పాఠశాలలను పర్యవేక్షిస్తూ ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాలల నిర్వహణ



తదితర అంశాలను పర్యవేక్షిస్తే మండలంలో పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందడంతో పాటు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధిస్తారనడంలో ఎంతమాత్రం అతిశయోక్తిలేదు. కానీ ములకలపల్లి మండలంలో ఎంఈవో ములకలపల్లి, పాల్వంచ మండలాలకు ఇన్‌చార్జ్‌గా అదనపు బాధ్యతలు అప్పగించడంతో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ చేయలేకపోవడం, పూర్తిస్థాయిలో ఎవరికీ న్యాయం చేయకపోవడంతో పాఠశాలల్లో విద్యార్థుల నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు విఫలమవుతున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఒక పక్క తమ పిల్లలకు మంచి చదువులు సర్కారు బడుల్లో అందుతుందని భావించిన తల్లిదండ్రులు అయోమయానికి గురవుతుండగా...మరోపక్క తెలంగాణ ప్రభుత్వం కోట్లాది రూపాయలు



వెచ్చించి మధ్యాహ్నభోజనం, పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించడంతో నాణ్యమైన విద్యను అందించలేకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోందని పలువురు మండిపడుతున్నారు.

**సమయపాలన పాటించని ఉపాధ్యాయులు...**

నిత్యం పాఠశాలల పర్యవేక్షణ లేకపోవడంతో పాఠశాలల్లో విధులు నిర్వహించాల్సిన ఉపాధ్యాయులు సకాలంలో సరైన సమయానికి రాకపోవడం...ఇష్టం వచ్చినప్పుడు వస్తూ...ఇష్టం వచ్చినప్పుడు వెళుతూ ఉండటంతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షించాల్సిన ఎంఈవోకు అదనపు బాధ్యతలు అప్పగించడమో...లేక సరిగా విధులు నిర్వర్తించకపోవడంతోనో ఉపాధ్యాయుల పనితీరు మందకొడిగా సాగుతూ సమయపాలన లేకపోవడంతో విద్యావ్యవస్థ మండలంలో గాడితప్పిందనే చెప్పవచ్చు. మండలంలో దాదాపు 80 పాఠశాలలు ఉండగా..జీపీఎస్ 20, టీఎస్‌డబ్ల్యుఆర్‌ఎస్ ఒకటి, ఆశ్రమపాఠశాల ఒకటి, కేజీబీవీ ఒకటి, ఉన్నత పాఠశాలలు నాలుగు, ప్రాథమిక పాఠశాలలు 40కు పైగా ఉన్నాయి. ఈ పాఠశాలల్లో ఉపాధ్యాయులను కోఆర్డినేషన్ చేయాల్సిన బాధ్యత ఎంఈవోపై ఉన్నా సరైన విధంగా ఈ మండలంలో విద్యావ్యవస్థను సరైన దారిలో పెట్టేలా కనిపించడంలేదు. మండలంలో రెగ్యులర్ ఎంఈవోను నియమించినట్లయితే విద్యావ్యవస్థ తిరిగి గాడిలో పడుతుందని తల్లిదండ్రులు, విద్యావేత్తలు భావిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి మండలంలో సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై కొరడా ఝుళిపించాలని, రెగ్యులర్ ఎంఈవోను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, మండల ప్రజలు కోరుతున్నారు.

**ఎంఈవో ఏమంటున్నారంటే...**

మండలంలో గాడితప్పుతున్న విద్యావ్యవస్థ, సమయపాలన పాటించని ఉపాధ్యాయుల పనితీరుపై ఇన్‌చార్జ్ ఎంఈవో శ్రీరాంమూర్తిని 'ప్రభాతవార్త' వివరణ కోరగా...ములకలపల్లి, పాల్వంచ మండలాలకు ఎంఈవోగా ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వహించడం వల్ల పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని, సమయం ఉన్నప్పుడు పాఠశాలలను పర్యవేక్షిస్తున్నానని, పాఠశాలల్లో సమయపాలన పాటించని ఉపాధ్యాయుల పనితీరుపై దృష్టి సారించి నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు.

# తాళ్లగూడెంలో బంగారం,వెండి,నగదు అపహరణ

*కామేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడి బంగారం, వెండితో పాటు నగదును అపహరించుకపోయిన సంఘటన కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి. తెల్లబోయిన నాగేంద్ర వ్యవసాయ కూలీ పనులకు వెళ్లిన సమయంలో దుండగులు వారి నివాస గృహంలో ప్రవేశించి బీరువాలోని బంగారపు చెవిదిద్దులు, ఉంగరం, వెండి పట్టీలు, కొంత నగదును అపహరించుకుపోయారు.

నివాస గృహంలో దుండగులు చోరీకి



పాల్పడిన్నట్లు మధ్యాహ్నం సమయంలో ఇంటికి వచ్చిన కుమారుడు గుర్తించి తల్లి నాగేంద్రకు సమాచారం అందజేశారు. దీంతో ఆమె చోరీ వివరాలను పేర్కొంటూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు చోరీకి పాల్పడిన దుండగులపై కేసు



నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ తెలిపారు. కాగా సంఘటన స్దలాన్ని క్లూస్ టీం అధికారులు సందర్శించి వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.




## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్,ఎంపిటిసి



*కారేపల్లి, ప్రబాతవార్త, అక్టోబర్ 14*

సింగరేణి మండలం భల్లూనగర్ తండా గ్రామంలో పిడుగుపాటుకు గురై మరణించిన బానోతు శాంతి కుటుంబాన్ని శుక్రవారం మాదారం ఎంపిటిసి బాగం రూపానాగేశ్వరరావు, మాదారం సర ్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, బెల్ డిప్యూటీ మేనేజర్ గుగులోతు రవిలు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మాదారం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న నరేష్ వదిన ఈ పిడుగుపాటులో మృతి చెందిన సమాచారం తెలుసుకుని పూలమాలలు వేసి నివాళులర్పించి తమ ప్రగాడ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో గుర్రం నరసయ్య తదితరులు ఉన్నారు.

## పోడు భూముల సర్వేను పరిశీలించిన సర్పంచ్, సిపిఎం బృందం



*కారేపల్లి, ప్రబాతవార్త, అక్టోబర్ 14*

ఏజెన్సీ ప్రాంతాలలో పోడు సాగు చేసుకుంటున్న భూములకు సంబందించి గత 5 రోజులుగా జరుగుతున్న పోడు భూముల సర్వేను శుక్రవారం ఎర్రబోడు సర ్పంచ్ కురసం సత్యనారాయణ, ఎఫ్ఆర్‌సి చైర్మన్ వజ్జా రామారావులతో పాటు సిపిఎం బృందం సర్వేను పరిశీలించారు. ఈ సందర్బంగా సిపిఎం నాయకులు కె నరేంద్ర మాట్లాడుతూ పోడు సాగుదారులు సిపిఎం పార్టీ ద్వారా అనేక పోరాటాలు నిర్వహించిన ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చి సర్వే జరుపుతుందన్నారు. ఈ సర్వే నిష్పక్షిపాతంగా జరగాలని కోరారు. పోడు సాగుదారులకు హక్కు పత్రాలు వచ్చేంతవరకు ఎలాంటి ఆటంకం కలగకుండా ముందుకు పోవాలని డిమాండ్ చేసారు. సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ సాగుదారుడు సర్వే సహకరించి భూములను సర్వే చేయించుకోవాలన్నారు. సర్వే ఆధారంగా ప్రభుత్వం వెంటనే హక్కు పత్రాలు మంజూరి చేయాలని లేని ఎడల పోరాటానికి సిద్దం కావాలని పిలుపునిచ్చారు. సర్వేను పరిశీలించిన వారిలో బుగ్గా రమేష్, నర్సింగ్ సత్యనారాయణ, దామోదర్, పూనెం నరేందర్, బీట్ ఆఫీసర్ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

### తెలంగాణ రైతు సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం

***కామేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*** తెలంగాణ రైతు సంఘం నూతన కార్యవర్గం శుక్రవారం కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో రాయల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా రాయల సత్యనారాయణ, కార్యదర్శిగా సకినాల శ్రీను, గౌరవాధ్యక్షులుగా విజం నాగభూషణం, ఉపాధ్యక్షులుగా అంబటి శ్రీనివాస్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా దేవుండ్ల వీరబాబు, కొట్టేరు నరేష్‌రెడ్డి ఎన్నికైయ్యారు. ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇచ్చి సాగుదారులను ఆదుకోవాలని, అకాల వర్షాల వలన పంటలు దెబ్బతిన్న రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని మహాసభ తీర్మానించింది. ఈ మహాసభలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ పాల్గొని ప్రసంగించారు.

## విజయవాడకు తరలివెళ్లిన సీపీఐ శ్రేణులు



**సత్తుపల్లి, అక్టోబర్ 13,ప్రభాతవార్త:**
విజయవాడలో నిర్వహించనున్న సీపీఐ జాతీయ ముహా సభలకు సత్తుపల్లి నియోజకవర్గం నుంచి సీపీఐ నాయకులు, కార్యకర్తలు వందలాదిగా శుక్రవారం తరలివెళ్లారు. ఈ మహా సభలకు బయలు దేరిన బస్సు ను సీపీఐ జిల్లా కర్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా లక్షలాది మంది కార్యకర్తలు, నాయకులు ఈ బహిరంగ సభలకు హాజరువుతున్నారని, 18వ తేదీ వరకు నిర్వహించే ఈ మహా సభలకు 13 దేశాల నుంచి విదేశీ ప్రతినిధులు పాల్గొంటున్నారని, మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలపై చర్చించి రానున్న కాలంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేసేందుకు ఈ మహా సభలను నిర్వహిస్తున్నట్లు దండు తెలిపారు. ఈ మహా సభలకు సత్తుపల్లి నియోజకవర్గం నుంచి జిల్లా కార్యవర్గ సభ్యులు దండి ఆదినారాయణ, జిల్లా సందర్శకులు కమెడియన్ సుధాకర్, సత్తుపల్లి మండలం కార్యదర్శి యోగి, కార్యదరిన రామకృష్ణ, వేంసూరు మండల సీపీఐ కార్యదర్శి పెల్లి భాస్కర్, రామలక్ష్మీ, కల్లూరు మండల నాయకులు రాంబాబు, దయాకర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరళి వెళ్లారు.

## కిష్టారం ఓసీని తనిఖీ చేసిన జి.ఎం



**సత్తుపల్లి, అక్టోబర్ 14,ప్రభాతవార్త:**
సింగరేణి వ్యాప్తంగా 53వ రక్షణ వారోత్సవాలలో భాగంగా మండలంలోని కిష్టారం ఓపెన్ కాస్టు గనిలో శుక్రవారం సేఫ్టీ వారోత్సవాలు నిర్వహించారు. ఈ వారోత్సవాలకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ (ఇపి అండ్ పీఎస్) ఎల్వి. సూర్యనారాయణ, కన్వీనర్‌గా సేఫ్టీ కమిటీ బృంధం ఓసీని తనిఖీ చేశారు. ప్రతి ఏటా నిర్వహించే సేఫ్టీ రక్షణ వారోత్సవాలలో భాగంగా ఈ ఏడాది ఈ గనిలో జనరల్ మేనేజర్ జక్కం రమేష్ పరిశీలించి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాథకత మరియు బొగ్గు రవాణాలో కార్మికులు, సిబ్బంది తీసుకోవాల్సిన రక్షణ చర్యలను కార్మికులకు, సిబ్బం దికి జీఎం వివరించారు. తనఖీ నిర్వహించిన బృంధంలో ఎల్వి. సూర్య నారాయణ కన్వీనర్‌గా వ్యవహరించగా, సభ్యులు ఏజీఎం డి. లలిత్ కుమార్ , డీజీఎం (ఇఅండ్ ఎం) బి. శంకర్‌రావు, ఎస్ఎస్ఓ జె. చంద్రశ ఖర్, దావీద్, పి. భాస్కర్‌రావు, జి. రాజు నాయక్, ఎన్విరాన్మెంట్ మెం బర్ డిజె. రెడ్డి, కొత్తగూడె ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జీవి. కోటిరెడ్డి, కిష్టారం పీవో ఎంవీ. నర్సింహారావు, కిష్టారం పి.ఇ రామారావు, మేనేజర్ ఎం. వెంకటేశ్వరరావు,సేఫ్టీ ఆఫీసర్ గోపి కిషోర్, కిష్టారం ఫిట్ సెక్రటరీ మురళీ కృష్ణలతో పాటు హాజార్, బాలా సింగ్, హరి లు ఉన్నారు.

## జిల్లా విస్తృత స్థాయి సమావేశపు సన్నాహాలు

## 23న యాదవుల సత్తా చాటాలి

**రఘునాథపాలెం అక్టోబర్ 14 ప్రభాతవార్త:**
అఖిల భారత యాదవ మహాసభ జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశపు సన్నాహల సమీక్ష శుక్రవారం జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఈ నెల 23వ తేదీన రామకృష్ణా ఫంక్షన్ హాల్ వేదికగా వివిధ రాజకీయ పార్టీలలో పదవులు పొందిన యాదవులందరూ ఈ సమావేశానికి హాజరుకావాలని కోరుతూ ముద్రించిన ప్రచార సామాగ్రిని విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా సమావేశానికి పెద్ద ఎత్తున యాదవులందరూ హాజరయ్యే విధంగా ఇప్పటి నుంచే ప్రతి ఒక్కరూ ప్రచారం నిర్వహించి యాదవుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. గ్రామ, మండలాల స్థాయి కమిటీల ఏర్పాటు దిశగా ఈ వేదికలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తారు సింహాద్రి యాదవ్, దుబ్బాకుల శ్రీను, బొల్లి కొమరయ్యా, పొదిల సతీష్, బండారు ప్రభాకర్, సత్తి వెంకన్న, వాకదాని కోటేశ్వరరావు, కనబండి విజయలక్ష్మి, మేడుదు మల్లేష్, అందె అప్పారావు, రాగం బాబు, పొదిల తిరుపతిరావు, రాగం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తల్లాడలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 14**



తల్లాడ విద్యుత్ సబ్ స్టేసన్‌లో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరపరా నిలిపివేస్తున్నట్లు తల్లాడ విద్యుత ఎఇఇ రాజేష్ తెలిపారు. దీనివల్ల సబ్ స్టేషన్‌లోని అన్ని గ్రామాలకు, పరిశ్రమలకు అంతరాయం కలుగుతుందని చెప్పారు.

**కుర్నవల్లి సబ్‌స్టేషన్ పరిధిలో..**
తల్లాడ మండలం కుర్నవల్లి, మిట్టపల్లి సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా ఈ రెండు సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కుర్నవల్లి సెక్షన్ ఎఇ పి సుందర్‌కుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి టిఎస్ఎన్‌పిడిసిఎల్, డిపార్ట్‌మెంటుకు సహకరించాలని ఆయన కోరారు.

## వరి పై దోమ పోటు, కంకినల్లి నివారణ చర్యలు



**సత్తుపల్లి, అక్టోబర్ 14,ప్రభాతవార్త:**
ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో వరి పంట, పొట్ట మరియు ఈనే దశలో ఉన్నటువంటి పంటలపై దోమ పోటు మరియు కంకినల్లి ఉధృతి ఎక్కువుగా ఉన్న దృష్ట్యా రైతులు తక్షణమే సస్య రక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు రైతులకు సూచించారు.మండల పరిధిలోని కిష్టాపురం, తుంబూరు గ్రామాలలో శుక్రవారం రైతులు సాగు చేస్తున్నటువంటి వరి పంటలను సందర్శించి వరికి సంబంధించిన వివిధ రకాల తెగుళ్లు వాటి నివారణపై రైతులకు తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. వరిలో ప్రస్తుత సీజన్‌లో వరి పై దోమ పోటు, కంకినల్లి ఉధృతి అధికంగా ఉందని గుర్తించడం నివారణ చర్యలు చేపట్టాలని కో రారు. వర్షపాతం మరియు వాతావరణంలో ఉక్కపోత, అధిక నత్రజని ఎరువును వినియోగించడం తదితర కారణాల వల్ల దోమ పోటు మరియు ఈనె దశలో ఉన్న పైరులో కంకినల్లి ఉధృతిని గుర్తించడం జరిగిందని, దోమ పోటు నివారణకు పైమెట్రోజైన్ అనే ద్రావణాన్ని 120 గ్రాములు లేదా ట్రైఫ్లూ మోజో ఫైరియ్‌ను 96 మిల్లీ గ్రాములను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదే విధంగా కంకినల్లి నివారణకు స్పైరో మెసిఫిన్200 మీ.లీటర్ల ద్రావణాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని ఏవో శ్రీనివాసరావు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు బంగారు రావు, జక్కంపూడి కృష్ణ, తాళ్లూరి గాంధీ పాల్గొన్నారు.

## పరిశుభ్రత పల్లెల్లో ప్రగతికి నాంది...



**కామేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**
పంచాయితీల్లో పారిశుద్ధ్యం, ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయితీ అధికారి జూపల్లి హరిప్రసాద్ సర్పంచులు, కార్యదర్శులు, వైద్య సిబ్బందిని కోరారు. కామేపల్లి మండలం కొమ్మినేపల్లి, కామేపల్లి పంచాయితీల్లో శుక్రవారం ముమ్మరంగా పర్యటించి ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాలను క్షేత్రస్ధాయిలో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలు చేశారు.ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమాలను విధిగా నిర్వహించాలని అన్నారు.ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించి పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలని,ప్రజలు తాజా ఆహార పదార్దాలు తీసుకోవాలని కోరారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల్లో, పంచాయితీ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో జీవీఎస్,సర్పంచులు మూడ్ దుర్గాజ్యోతి, అజ్మీర రాందాస్‌నాయక్, పంచాయితీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు,కొమ్మినేపల్లి మాజీ సర్పంచ్ మూడ్ కృష్ణప్రసాద్ నాయక్ పాల్గొన్నారు.




## జాతీయ మహాసభలకు తరలిన సీపీఐ శ్రేణులు



**కల్లూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త**
కల్లూరు మండలానికి చెందిన సీపీఐ కార్యకర్తలు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు శుక్రవారం వాహనాలలో విజయవాడ తరలివెళ్ళారు. 24వ జాతీయ మహాసభల సందర్భంగా కల్లూరులో నినాదాలు చేస్తూ, ఉత్సాహంతో వాహనాలలో తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటియూసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు, మండల పార్టీ కార్యదర్శి సీపీఐ దామాల దయాకర్‌రావు, కార్మిక సంఘాల నాయకులు ఏఐటియూసి కార్మిక సంఘం నాయకులు వెంకట నారాయణ, హరీష్, పుల్లారావు, వెంకటరత్నం తదితరులు వెళ్లారు.

## విజయవాడకు తరలివెళ్ళిన సిపిఐ శ్రేణులు




**పెనుబల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**
భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మహాసభలకు పెనుబల్లి మండలం నుంచి సిపిఐ పార్టీ కార్యకర్తలు శుక్రవారం మూడు బస్సుల్లో విజయవాడ తరలివెళ్ళారు. సీపీఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. మహాసభలకు వెళ్ళిన వారిలో సీపీఐ మండల నాయకులు పొదిల భాస్కర్, కొప్పుల లక్ష్మీనారాయణ, పైదా కిరణ్, వట్టం శ్రీను, మడకం రమేష్, సుమలత తదితరులున్నారు.

## వలస ఆదివాసీల నివాస స్థలాల సర్వే



**పెనుబల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**
మండల పరిధిలోని చౌడవరం గ్రామపంచాయితీ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఛత్తీస్‌ఘడ్ నుంచి వచ్చి గత 20 సంవత్సరాల నుండి ఇక్కడ స్థిర నివాసం ఏర్పరచుకున్న ఆదివాసీల నివాస స్థలాలను అటవీ హక్కుల చట్టం ప్రకారం శుక్రవారం ప్రభుత్వ అధికారులు సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి అల్లాడి నాగేశ్వరరావు, ఫారెస్ట్ ఆఫీసర్ కోటేశ్వరి, సర్పంచ్ శంకర్‌రావు, ఎఫ్ఆర్‌సి కమిటీ కార్యదర్శి వసంతరావు, సర్వేయర్ తమ్మిరాజు, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా కార్యకర్తలు మాచిబోయిన వెంకట నరసయ్య, తాటి దేవేందర్, పౌర హక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కాటినేని శ్రీనివాసరావు తదితరులున్నారు.

## మహాసభకు తరలిన పార్టీ శ్రేణులు

**రఘునాథపాలెం అక్టోబర్ 14 ప్రభాతవార్త:** రఘునాథపాలెం మండలం నుంచి శుక్రవారం ఎనిమిది బస్సులు, నాలుగు వాహనాల్లో విజయవాడలోజరుగుతున్న సిపిఐ 24వ జాతీయ మహాసభల సందర్భంగా తరలివెళ్లారు. ఈ బహిరంగ సభకు మండలం నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్న బస్సుకు జెండా ఊపి ప్రారంభించారు.మండల పార్టీ కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు తెలిపారు.

## మునుగోడులో టీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రచారం

*తిరుమలాయపాలెం,అక్టోబర్ 14, ప్రభాతవార్త :*

మునుగోడు నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల్లో వామపక్షాలు బలపరిచిన టీఆర్ఎస్ పార్టీ అభ్యరినద కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం మునుగోడు నియోజకవర్గం మునుగోడు మండలం కోంపెల్లి ఎంపీటీసీ పరిధిలో గల కల్వకుంట్ల గ్రామంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అద్యక్షులు తాత మధుసూదన్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజుతో ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బండ ప్రకాష్ తిరుమలాయపాలెం టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాసబోయిన వీరన్న, ఇల్లందు వార్డు కౌన్సిలర్ వార రవితో కలిసి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కొరకు శుక్రవారం ముదిరాజుల ఆద్వర్యంలో కొంపెల్లి ఎంపీటీసీ పరిధిలో కల్లకుంట్ల గ్రామంలో ముదిరాజులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు నారబోయిన నర్సింహా బయ్యా, చంద్రయ్య, సుందరయ్య, రాములు, రాజు, ముదిరాజ్, ఇంకా మరికొందరు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొని ప్రచారం నిర్వహించారు.




# జాతీయ మహాసభలకు బయల్దేరిన సీపీఐ శ్రేణులు

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :*

బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు, విధానాలకు చరమగీతం తప్పదని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దంతాల బాలరాజు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 24వ జాతీయ మహాసభలకు తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి, ఎర్రగడ్డ, కొక్కిరేణి గ్రామాల నుంచి పలు వాహనాల్లో పార్టీ శ్రేణులు శుక్రవారం పెద్ద సంఖ్యలో విజయవాడ తరలివెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ



మహాసభలకు 12 దేశాల నుండి 30మందికి పైగా ప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య, లౌకిక ప్రజాతంత్ర శక్తులను ఐక్యం చేయుటకు ఈ మహాసభల్లో దిశానిర్దేశం చేయనున్నారని పేర్కొన్నారు. ఈ వాహన ర్యాలీని సీపీఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణతో కలసి దంతాల బాలరాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ, భూక్యా శ్రీను, విజయ్, ధరావత్ శ్రీను, నల్లగట్టు రవి, సామేలు, జిల్లా వీరన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి 'ఉన్నం' ఆర్ధిక సాయం



*నేలకొండపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

కొరట్లగూడెం గ్రామంకు చెందిన గుండా వెంకట్రామయ్య (49) అనే వ్యక్తి అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. మృతుడు వెంట్రామయ్యకు భార్య, పిల్లలు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ఆధేశాల మేరకు నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ద్వారా మృతుడు వెంకట్రామయ్య కుటుంబానికి రూ.10వేలు ఆర్ధిక సహాయంను శుక్రవారం అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, వాసంశెట్టి వెంకటేశ్వర్లు, మంకెన రాము, దేగాటి నర్సింహరావు, బచ్చలకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రజబ్‌అలీ అనుచరుడు ఖాసీం మృతికి నివాళి

*రఘునాథపాలెం అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

దివంగత సుజాతనగర్ మాజీ శాసనసభ్యులు మహ్మద్ రజబ్‌అలీ అనుచరుడు,పాపటపల్లి గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ నాయకులు పావురాల ఖాసీం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతి పట్ల జిల్లా సిపిఐ కమిటీ సభ్యులు పగడాల మల్లేష్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పాపటపల్లి గ్రామంలో ఖాసీం ప్రజలకు అందుబాటులో ఉంటూ చురుగ్గా పాల్గొని రజబ్ అలీ హయంలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించారని పేర్కొన్నారు.మృతునికి భార్య కోటమ్మ, కుమారుడు ఉషాబాబు, లక్ష్మి నారాయణ కలరు. ఈ కార్యక్రమంలో శాఖమూరి శ్రీనివాసరావు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రిన్సిపాల్‌కు ఘన సన్మానం



*తిరుమలాయపాలెం,అక్టోబర్ 14, ప్రభాతవార్త :*

ఎంతో మంది విద్యార్ధులను ఉన్నత శిఖరాలకు వెళ్ళేలా కృషి చేసిన మాజీ ప్రధానోపచార్యులు పువ్వాడ కృష్ణ అని మాజీ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు కళాశాలలో మాజీ ప్రిన్సిపాల్, ల్యాబ్ అటెండర్‌లను ప్రస్తుత కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు, అద్యక్షతన క్రమబద్దీకరించబడిన ఒకేషనల్ లెక్చరర్లును ఘనంగా అభినందన సభను నిర్వహించారు. 1990-1994వ సంవత్సర కాలంలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన పువ్వాడ కృష్ణ వారి సతీమణిలకు ప్రస్తుత జూనియర్ లెక్చరర్లు, ప్రిన్సిపాల్ శాలువా కప్పి ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్‌సివో బి రామయ్య, శ్రీనివాసరావు, నారాయణరావు, తిరుపతిరెడ్డి, చంద్రమౌళి, కీర్తి,ఉపేందర్, వీరభద్రం, ప్రస్తుత విద్యార్ధులు, పూర్వవిద్యార్ధులు పాల్గొన్నారు.

## విజయవాడకు తరలిన సిపిఐ శ్రేణులు



*నేలకొండపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

విజయవాడలో జరుగుతున్న సిపిఐ జాతీయ మహసభలను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి నుంచి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు నాయకత్వంలో సిపిఐ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో బస్సులలో తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ సహయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, మండల సిపిఐ నాయకులు కనకబండి సీతారాములు, బాగం నర్సింహరావు, కర్నాటి నళినీ, అయోధ్య, పాల్తియా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరమ్మతులు

### -రూ.2.29.50 లక్షల నిధులు మంజూరు :లింగాల





*వైద్యవిభాగం ఖమ్మం అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో భవనాల మరమ్మతులకు రూ.2.29.50 లక్షల నిధులు మంజూరు అయ్యాయని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ అభివృద్ధిపై జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని కామేపల్లి, తల్లాడ, వేంసూరు, కూసుమంచి, మాటూరిపేట, మంచుకొండ, లంకాసాగర్, బోనకల్, ఏన్కూర్, చింతకాని, వైరాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మంజూరైన నిధుల ప్రకారం పనులు ప్రారంభించాలని కోరారు. స్టాండింగ్ కమిటీ సమావేశంలో పనులకు సంబంధించిన తీర్మానాన్ని ఆమోదించారు. ఆరోగ్య కేంద్రాల వారీగా నిధులను సక్రమంగా వినియోగించి ఆయా ప్రాంతాలలో సదుపాయాల కొరకు వినియోగించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వందశాతంగా పనులు పూర్తిచేసి సద్వినియోగం చేయాలని పేర్కొన్నారు. మిగిలిన మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కూడా ప్రస్తుతం నిధులు మంజూరు కాని పక్షంలో వాటిపై దృష్టి కేంద్రీకరించి భవిష్యత్‌లో ప్రతిపాదనలు పంపి మంజూరు కొరకు అభివృద్ధికి ప్రభుత్వ సహకారం తీసుకోవాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్ర ఎల్లో అత్యాధునిక సాంకేతిక వైద్య పరిరకాలను సమకూర్చుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్యాధికారులు వారి విధులను సమర్ధవంతంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఇఓ వింజం వెంకట అప్పారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి బి. మాలతి, వివిధ మండలాల జిల్లా ప్రాదేశిక సభ్యులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, అధికారులు పాల్గొన్నారు.

## కొత్త పత్తి కాటాకు శ్రీకారం



*స్తంభాద్రి అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం కొత్త పత్తి ముహుర్తపు కాటాను కమిటీ చైర్మన్ డౌలే లక్ష్మి ప్రసన్న ప్రారంభించారు. ప్రప్రథమంగా మార్కెట్‌లోకి ఏదులాపురం గ్రామానికి చెందిన రైతు దుండిగాల నాగయ్య తన పత్తిని విక్రయించటానికి తీసుకొచ్చారు. కమిషన్ మార్చంట్ మాటేటి రామారావు కొనుగోలు తొలిరోజు మార్కెట్‌లో పత్తిని లాంఛనంగా పూజలు చేసి శ్రీకార చుట్టారు. ఈ కార్యక్రమంలో కమిషనర్‌దారులు ఊట్ల వెంక టేశ్వ రరావు,,వ్యాపారులు ఆర్‌కె సతీష్,మార్కెట్ కార్యదర్శి రుద్రాక్ష మల్లేశం,మాటేటి కిరణ్‌కుమార్,దొంగరి రాము,హమాలీలు, కళాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్ళ స్ధలాలలో ప్రభుత్వ పధకాల ఏర్పాటు



*నేలకొండపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

అప్పలనర్సింహపురం గ్రామంలో నిరుపేదల ఇళ్ళ స్ధలాల కోసం పట్టాలుగా ఇచ్చిన స్ధలంలో ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ పధకాలైన క్రీడాప్రాంగణం, పల్లె ప్రకృతివనం, నర్సరీ ఏర్పాటు చేయడం వలన పేదలకు ఇళ్ళ స్ధలం లేకుండా పోయిందని ప్రజాపంధా డివిజన్ కార్య దర్శి సివై పుల్లయ్య, ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు అన్నారు. శుక్రవారం అప్పలనర్సింహపురంలో ప్రతినిధి బృందంగ్రామంలోని నిరుపేదల ఇళ్ళ సమస్య పై పరిశీలన చేసింది. అప్పలనర్సింహపురం గ్రామంలో ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు ఉన్నాయని, కొందరు ఇళ్ళు కూలి పోయిన వాళ్ళు అద్దె ఇంట్లో ఉంటున్నారని, కొందరు ఇళ్ళు కట్టుకుంటే వాటిని కూల్చి వేసి నర్సరీ ఏర్పాటు చేసారని సిపిఐఎంఎల్ ప్రజాపంధా ప్రతినిది బృందం ఆరోపించింది. ఇళ్ళ పట్టాలు పొందిన భాదిత లబ్దిదారులకు న్యాయం చెయ్యాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపంధా నాయకులు శీలం వీరాంజనేయులు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ కలుగవద్దు

**-జోనల్ క్రీడా పోటీలు తప్పనిసరిగా నిర్వహించాలి**

**-విద్యార్థులు స్పెషల్‌టెస్టు మార్కులు ఆన్‌లైన్‌లో అప్‌గ్రేడ్ చేయాలి**

**-తెలంగాణ రాష్ట్ర గురుకుల డిప్యూటీ సెక్రటరి శ్రీనివాసరెడ్డి, ఓఎస్‌డీ జగదీశ్వర్‌రెడ్డి**

భద్రాచలం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు చదువుపరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గురుకుల డిప్యూటీ సెక్రటరి శ్రీనివాసరెడ్డి, ఓఎస్‌డీ జగదీశ్వర్‌రెడ్డి సంబంధిత ప్రిన్సిపాల్స్‌లను ఆదేశించారు. శుక్రవారం హైద్రాబాద్ నుండి టెలికాన్ఫరెన్స్ ద్వారా గురుకులాల్లోని ప్రిన్సిపల్‌లతో పాఠశాలల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఈ నెలలో 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు



జోనల్ క్రీడా పోటీలు తప్పనిసరిగా నిర్వహించాలని, అలాగే ప్రతి పాఠశాలలో టెక్స్ట్‌బుక్స్, నోట్ బుక్స్ పిల్లలందరికి అందజేయాలని, 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు పూర్తిస్థాయిలో సిలబస్ కంప్లీట్ చేసి మరలా రివిజన్ చేయాలని, ప్రతి పాఠశాలలో చదువుతున్న పిల్లల యొక్క పరీక్షా ఫీజులు సంబంధిత ప్రిన్సిపాల్స్ చెల్లించాలని, ప్రతి గురుకుల పాఠశాలల్లో పిల్లలకు ఎఫ్1, ఎఫ్2 స్పెషల్ టెస్టులు నిర్వహించి వాటికి సంబందించిన మార్కులు ఆన్‌లైన్‌లో అప్‌గ్రేడ్ చేయాలని, కొత్తగా ఏర్పాటు అయిన యుఆర్‌జేసీ కళాశాలకు, డిగ్రీ కళాశాల గ్రాఫ్, నోట్‌బుక్, రికార్డ్స్ సరఫరా చేయడం జరిగిందని, అన్ని కళాశాలలకు వెంటనే సరఫరా చేయాలని, సంబందిత ప్రిన్సిపాల్‌లకు ఆదేశించారు. పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారికి మెనూ ప్రకారం పౌష్టికాహారమైన ఆహారం అందించాలని, పాఠశాలల్లో వంట గదులలో పరిశుభ్రత పాటించాలని, పిల్లల ఆరోగ్యపరంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 19 గురుకుల పాఠశాలలో చదువుతున్న పిల్లలకు జోనల్ మీట్ క్రీడలు బాలికలకు భద్రాచలం, బాలురకు కిన్నెరసానిలో నిర్వహిస్తామని, బాలికలు 576 మంది, బాలురు 464 మంది పాల్గొంటున్నారని, క్రీడలకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అలాగే విద్యార్థుల యొక్క పరీక్ష ఫీజులు ఇన్సిట్యూషన్‌ల వారిగా చెల్లించటానికి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని, అదేవిదంగా కొత్తగా ఏర్పాటు చేసిన యుఆర్‌జేసీ కళాశాల, డిగ్రీ కళాశాలకు గ్రాఫ్, నోట్ బుక్స్, రికార్డ్స్ పంపిణీ చేస్తామని, దసరా సెలవులకు పాఠశాలల నుండి విద్యార్థిని, విద్యార్థులు ఇండ్లకు వెళ్ళిపోయిన సంబంధిత ఉపాధ్యాయులు వారి ఇండ్లకు వెళ్ళి పిల్లల యొక్క చదువు మరియు వారి యొక్క బాగోగులు చూసుకుంటూ ఉన్నారని, సెలవులు అయిపోగానే తిరిగి పాఠశాలలకు వచ్చేలా సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ ఆర్‌సీవో (గురుకులం) దేవిడ్‌రాజ్, డిప్యూటీ సెక్రటరి, ఓఎస్‌డీకి తెలిపారు.



## అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రోల్‌మోడల్‌గా ఎదగాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**

కొత్తగూడెం, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:

విద్యార్థులు చదువుల పట్ల శ్రద్ధ వహించి అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రోల్‌మోడల్‌గా ఎదగాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని ఎస్‌సీబీ నగర్‌లో బీసీ వెల్ఫేర్ ద్వారా నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జిల్లాలో 12 మహాత్మా పూలే గురుకులాలున్నాయని, అధనంగా ప్రభుత్వం మరొక గురుకులాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ గురుకులంలో 5,6,7 తరగతులు చదువుతున్న 250 మంది విద్యార్థులకు వసతి కల్పిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందజేయాలని, ఎటువంటి ఇబ్బంది రావొద్దని ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సురేందర్, పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ నవీన్, తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీటీసీ రుక్మిణి పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికే ప్రాధాన్యత

**- మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి**

**- ఆకట్టుకున్న కనువిప్పు సందేశాత్మక నాటకం**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్14ః

రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికే అధిక ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం 53వ రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా రక్షణ తనిఖీ బృందాలతో కలిసి పీకేఓసీని సందర్శించారు. ఈ నెల 14నుంచి 28వ తేదీ వరకు రక్షణ తనిఖీ బృందాల సభ్యులు ఏరియాలో పర్యటించనున్నారన్నారు. బొగ్గు ఉత్పత్తి, రక్షణ రెండింటికి సమప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అనంతరం రక్షణ తనిఖీ బృందం కన్వీనర్, జీఎం(ఐఅండ్‌పీఎం) తుమ్మలపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మణుగూరు ఏరియాకు మంచి చరిత్ర ఉందని, రక్షణ చర్యలు అమలుచేస్తూ నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించి రికార్డు సృష్టించారన్నారు. ఇదే స్పూర్తితో సంస్థ నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలన్నారు. తొలుత రక్షణ తనిఖీ బృందం పీకేఓసీ-2, ఓసీ-4, వర్క్‌షాప్‌లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రక్షణ సందేశాత్మక నాటకం కనువిప్పును తిలకించి కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తనిఖీ బృందం సభ్యులు కృష్ణయ్య, వీఎస్.వీ.వీ.ప్రసాదరావు,




ఎస్వీ.మురళీధర్‌రావు, వి.తిరుపతిరావు, ఎస్.శ్రీనివాస్, అజయ్‌బాబు, సీహెచ్.శ్రీనివాసరావు, ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, మాలోత్ రాముడు, వీరభద్రుడు, జేవీ రమణ, రాంబాబు, శ్రీనివాసరావు, లింగబాబు, వరుణ్, రాజశేఖర్, నాగేశ్వరరావు, ఫిజిరాల్డ్, ఎండీ.మదార్‌సాహెబ్, సీహెచ్.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**- మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీలో**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీలో 53వ రక్షణ వారోత్సవాల భాగంగా శుక్రవారం ఓసీపీఎస్ జీఎం(ఈఅండ్ఎం) వై.గోపాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో రక్షణ తనిఖీ బృందం పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా రక్షణపై కేసీహెచ్‌పీ ఉద్యోగ కళాకారులు ఆలోచింపజేసే నాటికను ప్రదర్శించారు. అనంతరం రక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఫిజిరాల్డ్, డీజీఎం సురేష్, టీబీజీకేఎస్ నాయకులు అబ్దుల్ రవూఫ్, తనిఖీ బృందం సభ్యులు కేశవరావు, శ్రీనివాస్, షఫీ, డీఎస్ఎన్.రాజు, నిరంజన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-I పరీక్షకు హాజరయ్యే అభ్యర్థు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొండి

**-ఏఎస్పీ రోహిత్‌రాజ్**

భద్రాచలం ప్రభాతవార్త :

భద్రాచలం డివిజన్‌లోని చర్ల, దుమ్ముగూడెం మండలాల నుండి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కొరకు శనివారం సాయంత్రం 4 గంటలకు చర్ల నుండి ప్రత్యేకంగా ఒక బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఏజెన్సీ ప్రాంతాల నుండి గ్రూప -1 ప్రిలిమినరీ పరీక్ష కొరకు అభ్యర్థులు ముందు రోజు ఎవరైనా తమ పరీక్ష కేంద్రాల పరిధిలో వసతి సౌకర్యాలు కొరకు సంబంధిత పోలీసు స్టేషన్ చర్ల, దుమ్ముగూడెం పోలీసు అదికారులకు సమాచారం అందిస్తే వారు అక్కడ వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని వసతులను ఏర్పాటు చేస్తారని తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎస్పీ రోహిత్‌రాజ్ సూచించారు.

## గ్రూప్I పరీక్ష నిర్వహణలో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**

కొత్తగూడెం, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:



గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో విధులు నిర్వహించే సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్, అక్రమాలకు తావు లేకుండా నిర్వహించడంలో చీఫ్ సూపరింటెండెంట్ల విధులు అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 23 పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లతో నామినల్స్ రోల్స్ పరిశీలన, నెంబరింగ్ తదితర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే పరీక్షల్లో గ్రూప్1 పరీక్ష చాలా ప్రధానమైందని అన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులతో పాటు విధులు నిర్వహించే సిబ్బంది టీఎస్‌పీఎస్‌సీ సూచనలు తప్పక పాటించాలని, శనివారం వరకు హాల్‌టిక్కెట్లు నంబర్లు వేసే ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలున్న పాఠశాలల్లో ఏర్పాట్లు చేయాలి ఉన్నందున శనివారం సగం రోజు సెలవు ప్రకటించాలన్నారు. పరీక్ష నిర్వహణ ఆసాంతం అత్యంత పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని, ప్రతీ పరాక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీటీవలు ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. పరీక్ష నిర్వహణకు ఏర్పాటు చేసిన 23 కేంద్రాల్లో 11 ప్రభుత్వ, 12 ప్రైవేట్ కళాశాలలున్నట్లు చెప్పారు. మొత్తం 8851 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరవుతుండగా వీరిలో 31 మందికి పరీక్ష రాసేందుకు సహాయకులను అనుమతించినట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, 100 మీటర్ల దూరం వరకు ఎవరినీ అ1నుమతించరని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్వో అశోక్ చక్రవర్తి, ఏవో గన్యా, పర్యవేక్షకులు శర్మ, టీఎస్‌పీఎస్‌సీ సెక్షన్ అధికారి శశికళ, ఆరతి, 23 పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**-ఏఎస్పీ రోహిత్‌రాజ్**

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఏఎస్పీ రోహిత్‌రాజ్ స్థానిక ఏఎస్పీ కార్యాలయంలో శుక్రవారం కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ .. భద్రాచలం పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. శాంతిభద్రతకు వివాదం కలిగించేలా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్ణీతకాలం నుండి సత్ప్రవర్తనతో మెలుగుతున్న వారిపై ఉన్న రౌడీషీట్స్‌ను ఉన్నతాధికారులతో సంప్రదించి తొలగించే విదంగా కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సీ.ఐ నాగరాజు, ఎస్సైలు మధుప్రసాద్, రాజేష్, పీ.వీ.ఎన్.రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి కళాకారుడిని అభినందించిన జీఎం పర్సనల్

కొత్తగూడెం, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:



జాతీయ స్థాయిలో క్యారికేచర్‌లో బహుమతి పొందిన సింగరేణి కార్మికుడు ఆంతోటి ప్రభాకర్‌ను జీఎం పర్సనల్ బసవయ్య అభినందించారు. ఈ నెల 9వ తేదీన విజయవాడ పోటీల్లో శ్రీశ్రీ సాహితి నిధి ఆధ్వర్యంలో నిర్వహించిన పొర్ట్రైల్ పోటీల్లో ఆంతోటి ప్రభాకర్ ప్రథమ బహుమతి అదే విధంగా క్యారికేచర్ పోటీల్లో స్పెషల్ బహుమతి పొందిన సందర్భంగా ఆయన సేవలనుకొనియాడారు. ఈకార్యక్రమంలో డీజీఎం పర్సనల్ ధన్పాల్ శ్రీనివాస్, జీపీ కిరణ్‌కుమార్, ముకుంద సత్య నారాయణ, సీనియర్ పీవో గట్టు స్వామి, ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.